నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 20 జూలై 2023

ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు వెల్లడి

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని డిగ్రీ బీఏ బీకాం బీఎస్సీ పరీక్షల ఫలితాలను బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించిన 28 రోజులలోనే పరీక్షల ఫలితాలను వెల్లడి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల్లో రెండవ సెమిస్టర్ బీఏ విభాగంలో మొత్తం 411 మంది పరీక్ష రాయగా 206 మంది 50.12 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీ కాం విభాగంలో మొత్తం 243 మంది పరీక్ష రాయగా 131మంది 53.90 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో మొత్తం 425 మంది పరీక్ష రాయగా 194 మంది 45.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు రీవాల్యుయేషన్ కోసం జులై 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ డాక్టర్ నరసింహారావు, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజు, డాక్టర్ గిరిప్రసాద్ అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.


బల్దియా కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన కమిషనర్

నవతెలంగాణ-వరంగల్



భారీ వర్షాల నేపథ్యంలో బల్దియా ప్రధాన కార్యా లయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుల స్వీకరణ రిజిస్టర్‌ను కమిషనర్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కాల్స్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను రిజిష్టర్‌లో నమోదు చేయడమే కాకుండా, ఎప్పటికప్పు డు సమగ్ర సమాచారంతో కంప్యూటర్‌లో పొందు పరచాలని,వర్షాకాలం నేపద్యం లో రోజు వారి ఫిర్యాదుల సమాచారాన్ని ఎప్పటి కపుడు తనకు అందజేయాలని ఇంఛార్జి అదనపు కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సూపరిండెంట్ ఆనంద్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌కు రెడ్ అలెర్ట్



ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి చేరిన వరద
సింగరేణికి రూ.3 కోట్ల నష్టం
గోదావరిలో పెరుగుతున్న వరద

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు అధికారులు ప్రకటించారు. భూపాలపల్లి జిల్లాలోని 2, 3 ఓపెన్‌కాస్టు బొగ్గు గనుల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. రూ.3 కోట్ల మేరకు సింగరేణికి నష్టం వాటిల్లింది. ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరి నది ఉధృతి 13.600 మీటర్లకు పెరిగింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో బొగత జలపాతానికి వెళ్లే దారిని అటవీశాఖాధికారులు మూసివేశారు. ఏటూర్‌నాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి వరద 12.510 మీటర్లకు చేరింది. కన్నయ్యగూడెం మండలం సమ్మక్కసాగర్ బ్యారేజీలో వరద ఉధృతి పెరిగింది. ఇన్‌ఫ్లో 5 లక్షల 49 వేల 750 క్యూసెక్కులు ఎగువ ప్రాంతాల నుండి వస్తుంది. 45 గేట్లను తెరిచి 5 లక్షల 49 వేల 750 క్యూసెక్కుల వరద నీరును విడుదల చేశారు. ములుగు కలెక్టరేట్‌లో హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. దీంతో ఈ జిల్లాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్లు అప్రమత్తమై ముందస్తు సమావేశాలు నిర్వహించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వాజేడు, వెంకటాపురం మండలాల్లో పర్యటించి ముంపు పొంచి వున్న గిరిజన అటవీ గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. గోదావరి నదిలో పెరుగుతున్న వరదను కలెక్టర్ పరిశీలించారు. వాజేడు మండలంలోని బొగత జలపాతానికి పర్యాటకు రావొద్దని ప్రకటించి రహదారిని అటవీశాఖాధికారులు మూసివేశారు. ఏటూర్‌నాగారం మండలం రామన్నగూడెం వద్ద గోదావరి నది ప్రవాహం మధ్యాహ్నం 1.00 గంటలకు 12.510 మీటర్లకు చేరింది. వాజేడు, వెంకటాపురం మండలాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో 5 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలం పాలెం వాగు ప్రాజెక్టు కాలువకు ఐతాపురం వద్ద గండి పడింది. వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరి నది నీటిమట్టం 13.660 మీటర్లకు చేరింది. ములుగు జిల్లాలో వెంకటాపురం మండలం ఎలుబాకలో అత్యధికంగా 8.8 సెంటీమీటర్లు, వెంకటాపురంలో 7.9, ఏటూర్‌నాగారంలో 7.1 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం రికార్డయ్యింది.

ప్రాజెక్టులకు చేరుతున్న నీరు

హన్మకొండ జిల్లాలోని శాయంపేట మండలం సలివాగు ప్రాజెక్టులోకి 17 అడుగుల వరద చేరింది. మరో అడుగు పెరిగితే మత్తడి పడే అవకాశముంది. భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలో ఇన్‌ఫ్లో 2 లక్షల 58 వేల 730 క్యూసెక్కులు కాగా 35 గేట్లను తెరిచి 2 లక్షల 85 వేల 340 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి నదిలో 850 మీటర్ల నీటిమట్టానికి చేరింది. కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌజ్‌లో ఎత్తిపోతలను నిలుపుదల చేశారు. కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద గోదావరి నీటి ప్రవాహం పెరుగుతుంది. బుధవారం ఉదయానికి 8.520 మీటర్లకు వరద ప్రవాహం చేరింది.

సింగరేణికి రూ.3 కోట్ల నష్టం

భూపాపల్లి కేటికే 2, 3 ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లోకి వరద చేరింది. కేటీకే 2 ఓపెన్‌కాస్ట్ గనిలో రోజుకు 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. కేటికే 3 ఓపెన్‌కాస్ట్ గనిలో రోజుకు 3 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో 14 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. సుమారు రూ.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు సింగరేణి అధికారులు అంచనా వేశారు. భూపాలపల్లి జిల్లాలో మంగళవారం సగటున 2.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. జిల్లాలో అత్యధికంగా మహాముత్తారంలో 5.4, కాటారంలో 3.7, మహదేవ్‌పూర్, చిట్యాల మండలాల్లో 2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. భూపాలపల్లిలో 3.6, గణపురంలో 3.2, రేగొండలో 3.4 సెంటిమీటర్ల వర్షపాతం కురిసింది.

అప్రమత్తమైన నగరపాలక సంస్థ

వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం అప్రమత్తమైంది. వరంగల్, హన్మకొండ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, సిక్తా పట్నాయక్‌లు ఇప్పటికే ముందస్తు సమావేశాలు నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మంగళవారం కురిసిన వర్షాలకు ఇల్లు కూలి ఒకరు మృతిచెందడంతో అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. నాలాలను మున్సిపల్ కమిషనర్ బాబా షేక్ స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. వరంగల్ జిల్లాలో సగటున 2.7 సెంటిమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. అత్యధికంగా నల్లబెల్లిలో 7 సెంటిమీటర్లు, ఖానాపూర్‌లో 4.1, గీసుగొండలో 3.4, దుగ్గొండిలో 3.4, నర్సంపేటలో 3.3, చెన్నారావుపేటలో 3.3 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. హన్మకొండ జిల్లాలో సగటున 2.2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా దామెరలో 3.2, ఆత్మకూరులో 3, శాయంపేటలో 2.8, పరకాల, కమలాపూర్‌లో 2.6, హసన్‌పర్తిలో 2.4, నడికూడలో 2.4, హన్మకొండలో 2.2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.

మహబూబాబాద్ జిల్లాలో 2.1 సెంటిమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గంగారం, గూడూరు మండలాల్లో 3.9 సెంటిమీటర్లు, కొత్తగూడలో 3.3, కేసముద్రంలో 2.5, మరిపెడలో 2.2, గార్ల, డోర్నకల్ మండలాల్లో 2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. జనగామ జిల్లాలో సగటున జఫర్‌గఢ్‌లో అత్యధికంగా 9.5, పాలకుర్తి మండలం గూడూరులో 6.6, నర్మెట్టలో 6.4, తరిగొప్పులలో 6.3, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 6.3, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండలో 5.1, తరిగొప్పుల మండలం అబ్దుల్‌నాగారంలో 5, చిల్పూర్ మండలం మల్కాపూర్‌లో 4.3, బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్‌లో 4.2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.



పాలసంద్రంలా బొగత జలపాతం

ప్రమాదకరస్థాయిలో నీటి ప్రవాహం
సందర్శనలు తాత్కాలికంగా నిలిపి వేసిన అధికారులు.

నవతెలంగాణ-వాజేడు

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బొగత జలపాతం మహోగ్ర రూపం దాల్చి ఉప్పొంగి ప్రవహిస్తుంది. తెల్లటి పాలవలే జాలు వారుతు క్రిందకు దూకుతున్న నీటితో బొగత జలపాతం పాల సంద్రంలా మారి చూపరులను తన అందాలతో ఆకట్టుకుంటుంది. జలపాత అందాలను తిలకించేందుకు పర్యాటకులు సూదురా ప్రాంతాల నుండి రాష్ట్రాలు దాటి బొగత సందర్శనకు వస్తున్నారు. బొగత జలపాతానికి వరద ఉదతి పోటెత్తడం తో మహోగ్ర రూపం దాల్చి ప్రమాదకర స్థాయి లో ప్రవహిస్తుండటం తో అటవీ శాఖ అధికారులు బొగత జలపాత సందర్శన తాత్కాలికంగా నిలిపివేశారు.సూదురు ప్రాంతాల నుండి వచ్చి జలపాత అందాలు వీక్షించి,ఎన్నో అనుభూతులు పొంది సంతోషంగా గడపాలని ఆశతో వచ్చే పర్యాటకులకు బొగత సందర్శన నిలిపివేత వార్తతో బాధతో వెనుదిరుగుతున్నారు.అధికారుల తీరుపై పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తూ కోపోద్రిక్తులు అవుతున్నారు.



ముంపు ప్రాంతాల ప్రజలను
పునరావాస కేంద్రాలకు తరలించండి
బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్

ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాల కు తరలించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల క్షేత్ర స్థాయి పరిస్థితులను తెలుసుకోవడానికి కమిషనర్ బుధవారం వరంగల్ నగరం లోని పలు ప్రాంతాలలో పర్యటించి,సమర్దవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్,12 మోరీ ల ప్రాంతం లోగల మినీ అండర్ బ్రిడ్జి,కీర్తి బార్ ఏరియా,నాగేంద్ర నగర్,మైసయ్య నగర్,100 ఫీట్ ల రోడ్,ఎం.ఎం.నగర్,చాకలి ఐలమ్మ నగర్,చిన్న వడ్డేపల్లి కట్ట ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించారు. మినీ అండర్ బ్రిడ్జి ప్రాంతం లో నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని,రైల్వే అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడిన కమీషనర్ బల్దియా ఇంజనీరింగ్,రైల్వే అధికారులు సమన్వయం తో పనిచేసి సమస్యను పరిష్కరించాలన్నారు. నాగేంద్ర నగర్ లో డ్రైనేజీ లో నీటి ప్రవాహానికి ఆటకం లేకుండా చూడాలని, మైసయ్య నగర్ లో సిల్ట్ తొలగింపు పనులు పరిశీలించిన కమీషనర్ ఈ ప్రాంతం లో రీ టైనింగ్ వాల్ నిర్మించడం జరుగుతున్నందున కట్ట వైపు నుండి వచ్చు నీటి నీ శివ నగర్ డక్ట్ లోకి మళ్ళించాలని,శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిం చే వారిని వెంటనే ఖాళీ చేయించాలని, దేశాయ్ పేట,ఎస్.ఆర్.నగర్ ప్రాంతాల నుండి వచ్చు నీటిని చిన్న వడ్డేపల్లి చెరువు లోకి పంపించాలని,చాకలి ఐలమ్మ కాలనీ ప్రాంతం లోగల ప్రజలను పునరా వాస కేంద్రాలకు తరలించి తగు ఏర్పాట్లు చేయా లని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు ప్రవీణ్, రాజేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, ఏసిపిలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్,శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు రోజులు భారీ వర్షాలు

ఊపిరి పీల్చుకున్న రైతాంగం

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణలో రెండు రోజుల పాటు అతిభారీ వర్షాలు కురవనున్నాయని నైరుతి రుతుపవనాల నేపథ్యంతో వాతావరణ శాఖ ఉత్తర తెలంగాణకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే దక్షిణ తెలంగాణకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. 21 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, జగిత్యాల జిల్లాల్లో రాత్రి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని.. వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వర్షాలు పడక దుక్కులు దున్ని వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతంగం ఊపిరిపీ ల్చుకున్నారు ఇకనుంచి ముమ్మరంగా పత్తి, మొక్కజొన్న , వరి పంటలు వేయడానికి రైతులు ముమ్మరంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో అధికార యంత్రాంగం కూడ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుండగా.. తాలిపేరు రిజర్వాయర్ గేట్లు ఎత్తేశారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షానికి భూపాలపల్లి సింగరేణి ఉపరితల గని-2, 3ల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బొగ్గు తీసేందుకు వాహనాలకు అంతరాయం ఏర్పడింది.

పాత ఇల్లుకూలి వ్యక్తి మృతి

నవతెలంగాణ-వరంగల్



రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి గ్రేటర్ వరంగల్ పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లిలో ఇల్లు కూలిపోయి రవిరాకుల విజయ్ కుమార్ (47) అనే వ్యక్తి మృతిచెందాడు. మంగళవారం అర్ధరాత్రి పాత ఇళ్ల కూలి మృతి చెందాడని స్థానికుల నుండి తెలుసుకొని ఆర్ఎఫ్ఓ పాపయ్య, డీఎఫ్ఓ శంకర్‌లింగం సమక్షంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, డీఆర్ఎఫ్ రాజు టీమ్ వెళ్లి మృతుడిని శిథిలాల నుండి బయటికి తీశారు. అప్పటికే రవిరాకుల విజయ్ కుమార్ మృతి చెందాడని తెలిపారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయ్ కుమార్ మృతిస్థిమితం కోల్పోయి యాచిస్తూ రాత్రి పాత ఇంటిలో పడుకున్నాడు. ఇటీవల కురుస్తున్న వర్షానికి ఇళ్ల కూలి మృతి చెందాడని కేసు దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

సీపీని కలిసిన ఏసీపీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కాజీపేట, పరకాల, మామునూరు ఏసీపీలు పి.డేవిడ్‌రాజు, కె.కిషోర్‌కుమార్, సి.సతీష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీలను సిపి అభినందించారు. రానున్న ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయడంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.



ఓటింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో రానున్న ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచడానికి అన్నిచర్యలు తీసుకోవాలనిఎన్నికల అధికారులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జీల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ స్థాయిమాస్టర్ శిక్షకులకు ఏర్పాటుచేసిన బూత్ స్థాయి అధికారులు, ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని అన్నారు. గత ఎన్నికలలో తక్కువశాతం ఓటింగ్ నమోదు అయిన పోలింగ్ స్టేషన్ ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వోటింగ్ పెంచేందుకు విస్తత ప్రచారం చేయాలనీ అన్నారు. దర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు.. ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్ లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్‌స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మి. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. అనాథలు, ఒంటరి, కూలీ కోసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో వాసుచంద్ర, సీపీవో సత్యనారాయణ రెడ్డి, జీయం ఇండస్ట్రీ హరి ప్రసాద్, ఎలక్షన్ సూపరింటెండెంట్ జ్యోతి, తహసీల్దార్లు రాజ్‌కు మార్, కిరణ్ కుమార్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించాలి

బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ బ్యాంకర్లకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. గత మార్చ్ 2023 వరకు 1368.47 కోట్లు వ్యవసాయ పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని అన్నారు. దీనిలోనే వ్యవసాయ దీర్ఘకాలిక ఋణాలుగా రూ.514.48 కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి రూ.2977.81 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1611.85 కోట్లు ఇవ్వడం జరిగిందని, విద్యా ఋణాలుగా 25.70 కోట్లు, గృహ ఋణాలుగా 50.75 కోట్లు అందించడం జరిగిందని, మొత్తం ప్రాధాన్యతారంగాలకు రూ.4713.61 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. .జిల్లాలో మహిళా సంఘాలకు 385 కోట్ల ఋణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, దీనిలో ఇప్పటి వరకు సంఘాలకు గాను 359.41 కోట్లు అందించి 93 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్‌లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. ఏఐఎఫ్, పీఎంఈజీపి పథకాలపై విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు.

జిల్లాలోని మారుమూల ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ మరియు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడానికి జిల్లాలో 100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుటకు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద 35 శాతం సబ్సిడీతో ఈ మోడల్ కేంద్రాలు నెలకొల్పనున్నారు. జిల్లాలోని 100 గ్రామాలను డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ, బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ అవుతాయని తెలిపారు. దీనికి సంబంధించిన విధివిధానాలు జిల్లా కలెక్టర్ బ్యాంకర్ల సమావేశంలో చర్చించి ఆమోదించి మోడల్ ప్రాజెక్ట్ పోస్టర్ ను ఆవి ష్కరించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్ బి ఐ ఆర్ ఎమ్ రఘునాథ్, నాబార్డ్ డి డి యం. చంద్ర శేఖర్, ఆర్ బి ఐ ఎల్ డి వో అలీ బాబా, డి ఆర్ డి ఎ పీ డి శ్రీనివాస్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ గులాబీ లో గ్రూప్‌ల వార్



అయోమయంలో అధిష్టానం

నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి హ్యాట్రిక్ సాధించాలనుకుంటున్న అధికార పార్టీ బి ఆర్ ఎస్ లో వరంగల్ జిల్లాలోని మెజారిటీ నియోజకవర్గాల్లో రోజురోజుకు గ్రూపుల వార్ తో ఆయా నియోజకవర్గంలోని కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు ఎవరికి మద్దతు ఇస్తే ఏమవుతుందో అని తలలు పట్టుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలకన్నా ఎక్కువగా అధికార పార్టీలోని గ్రూప్ తగాదాలే తమ కుంపముంచుతాయని అధినాయకులు సైతం ఎవరికి ఏం చెప్పాలో అర్థం కాక అయోమయంలో ఉన్నారు.

స్టేషన్ ఘనపూర్... వరంగల్ జిల్లాలో బయారెస్ కు కంచుకోట స్టేషన్ ఘన్పూర్ ప్రస్తుతం జిల్లాలో ఎక్కడలేని విధంగా ఈ నియోజకవర్గంలో ఈసారి ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రుల పచ్చ గడ్డి వేస్తే భగ్గు ఉంటుంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్యేగా రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీలో చేరిన తాటికొండ రాజయ్య ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నిక దగ్గర నుండి మొన్న జరిగిన 2018 ఎన్నికల వరకు వరుసగా విజయం సాధిస్తూ వస్తున్నారు. గత ఎన్నికల్లో ఈ స్థానంలో చివరి నిమిషం వరకు కడియం శ్రీహరి రాజయాల మధ్య టికెట్ విషయంలో పెద్ద గందరగోళమే జరిగింది చివరకు కడియం శ్రీహరికి అధిష్టానం నచ్చజెప్పి రాజయ్యకు మద్దతు ఇవ్వాలని అతని మీరే గెలిపించాలని చెప్పడంతో గత్యంతరం లేక రాజయ్యకు శ్రీహరి తమ సొంత నిధులు వెచ్చించి గెలిపించారు కానీ ఈసారి జరిగే ఎన్నికల్లో తన రాజకీయ జీవితంలో చివరిసారిగా పోటీ చేస్తానని ఎలాగైనా టికెట్ తనకే ఇవ్వాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు. గత వరంగల్ పర్యటనలో కెసిఆర్ స్వయంగా కడియం శ్రీహరి ఇంటికి వచ్చి బ్రేక్ ఫాస్ట్ చేసాడని ఆ సమయంలో ఈసారి టికెట్ తనకే ఇస్తానని వాగ్దానం చేశాడని కడియం శ్రీహరి ప్రచారం చేస్తున్నాడు. మొన్న జరిగిన కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో అట్టహాసంగా జరిగాయి ప్రతి గ్రామంలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో రాజయ్యకు మింగుడు పడడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సష్టించిన జానకిపురం సర్పంచ్ నవ్య గతంలో కూడా కడియం శ్రీహరి నవ్య వెనుక ఉండి నడిపించాడని రాజయ్య ఆవేశంతో కడియం శ్రీహరి పై సంచలనాత్మక ఆరోపణలు చేయడంతో చివరికి కేటీఆర్ ప్రగతి భవన్ కు పిలిపించుకొని రాజయ్యను మందలించడంతో రాజయ్య ప్రస్తుతం స్తబ్దతగా ఉంటున్నాడు. ఇక్కడ టికెట్ ఎవరికి ఇచ్చినా మరొకరు మద్దతు ఇవ్వకపోగా టికెట్ ఇచ్చిన వారిని ఓడించడానికి ప్రయత్నాలు చేస్తారనేది వాస్తవం. అందుకే అధిష్టానం ఇక్కడ టికెట్ ఎవరికి ఇస్తారో తెలియక కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. చివరికి మధ్యే మార్గంగా మూడవ వ్యక్తికి కూడా టికెట్ ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతుంది.

మహబూబాబాద్... ఇక్కడ కూడా బిఆర్ఎస్ కు మొదటి నుంచి పట్టుంది గత ఎన్నికల్లో కూడా శంకర్ నాయక్ కి టికెట్ చివరి నిమిషంలో ఇచ్చారు కానీ ఈసారి రెడ్యా నాయక్ , ఎంపీగా పోటీ చేసి గెలిచిన కవిత కు శంకర్ నాయక్ కు మధ్య పెద్ద వార్ నడుస్తుంది. దీనికి తోడు ఈ మధ్యన కొంతమంది అసంతప్తులు శంకర్ నాయక్ టికెట్ ఇస్తే ఖచ్చితంగా సహకరించేది లేదని తీర్మానాలు చేసే స్థాయికి వెళ్ళిపోయింది. ఈ నియోజకవర్గంలో కూడా ప్రతిపక్ష పార్టీలతో కాకుండా స్వపార్టీ నాయకులతోనే ఓడిపోయే ప్రమాదం ఉందని అధిష్టానం భయపడుతుంది

పరకాల... పరకాల మొదటి నుండి ఇక్కడి ఓటర్లు విలక్షణ తీర్పు ఇస్తున్నారు. ఇక్కడ టిఆర్ఎస్ హవాలో కూడా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన చల్ల ధర్మారెడ్డి అనూహ్యంగా గెలుపొందాడు ఆ తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి పరకాలలో మంచిపట్టున్న కొండా సురేఖనే ఓడించాడు. ఇక్కడ ధర్మారెడ్డికి ఎదురేలేదని భావిస్తున్న తరుణంలో మొన్న కేటీఆర్ పర్యటనలో ధర్మారెడ్డికే టికెట్ ఇస్తామని ప్రకటించిన కూడా ఇక్కడ టిఆర్ఎస్ స్థాపించినట్టు నుండి పార్టీ వెన్నంటే ఉంటున్నానని ఈసారి ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలని నాగుర్ల వెంకటేశ్వర్లు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు గ్రామ గ్రామాన ఈసారి ఎలాగైనా ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలని చల్ల ధర్మారెడ్డికి టికెట్ ఇస్తే సహకరించేదే లేదని తీర్మానాలు చేసి అధిష్టానానికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు.

జయశంకర్ భూపాలపల్లి... జిల్లాలో జయశంకర్ భూపాలపల్లి లో కూడా టిఆర్ఎస్ పార్టీలో టికెట్ల కోసం ఆధిపత్య పోరు కొనసాగుతుంది. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ గాలిలో కూడా టిఆర్ఎస్ లో సీనియర్ నాయకుడు కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు మొదటి సభాపతి సిరికొండ మధుసూదనా చారి ని ఓడించి గండ్ర వెంకటరమణారెడ్డి అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఈసారి ఇక్కడ కూడా గండ్ర ,సిరికొండల మధ్య టికెట్ వార్ నడుస్తోంది. కెసిఆర్ సిరికొండకు ఎమ్మెల్సీ ఇచ్చి చల్లపరిచినా ఆయన సంతప్తిగా లేక ఈసారి మళ్ళీ పోటీచేయాలని ప్రయత్నాలు చేస్తుండడంతో ఇక్కడ కూడా ఎవరికి టికెట్ ఇవ్వాలో అధిష్టానం ఎటు తేల్చుకోలేక పోతుంది

వర్ధన్నపేట... గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ తో టిఆర్ఎస్ అభ్యర్థిగా ఆరూరి రమేష్ గెలుపొందాడు. జిల్లాలో ఈ నియోజకవర్గంలో గ్రూపులు లేకుండా ఆరూరి రమేష్ జాగ్రత్త పడుతూ వచ్చాడు. గత కేటీఆర్ పర్యటనలో కూడా తిరిగి అరూరి రమేష్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. దీంతో తిరిగి ఇక్కడ ఆరూరి రమేష్ కే మళ్లీ టికెట్ కన్ఫామ్ అని అనుకున్నారు కానీ అనూహ్యంగా ఇక్కడ కూడా ఆరూరి రమేష్ కు టికెట్ ఇవ్వద్దని ఏకంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ కు వినతిపత్రాలు అందిస్తున్నారు. ఇక్కడ కూడా ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలని ఆరూరి రమేష్ కు టికెట్ ఇవ్వద్దని పలు గ్రామాల్లో తీర్మానాలు చేస్తుండడంతో ఆరూరి రమేష్ కూడా టెన్షన్ పడుతున్నాడు. ఈసారి గెలిస్తే ఎలాగైనా మంత్రి పదవి వస్తుందని జిల్లాలోని సొంత పార్టీ నాయకులు తెరవెనుక ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు గుస గుస లాడుకుంటున్నారు.

జనగామ .... జిల్లాలో ఈ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిచిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఈసారి ఎలాగైనా టికెట్ వస్తుందని ఇక్కడ యాదగిరి రెడ్డికి మరో దీటైన అభ్యర్థి లేదని అంతా భావించారు కానీ తన కూతురితోనే తనకు ప్రమాదం ఉంటుందని ముత్తిరెడ్డి ఊహించలేదు. తనపై భూకబ్జా కేసులతో పాటు స్వయ నా కూతురే ఎదురు తిరిగి తన నాన్నకు టికెట్ ఇస్తే ఖచ్చితంగా గెలవడని నేనే ఓడిస్తానని శపథం చేస్తుంది. ఇక్కడ కూడా కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి టికెట్ కోసం తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నాడనేది ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆరోపణ.

వరంగల్ తూర్పు .... గత ఎన్నికల్లో కొండా సురేఖ అనూహ్యంగా బిఆర్ఎస్కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అనుకోని అదష్టంగా టికెట్ సాధించిన నన్నపనేని నరేందర్ కొండ సురేఖ పై గెలిచి అధిష్టానం దష్టిలో మంచి పేరు తెచ్చుకున్నాడు కానీ ఈయన కూడా ఈసారి చేజేతులా పలు వివాదాల్లో చిక్కుకున్నాడు నియోజకవర్గంలో మిగతా సీనియర్ నాయకులను కలుపుకొని పోవడం లేదని ఒంటెద్దు పోకడలతో పార్టీని బలహీనపరుస్తున్నాడని ఇక్కడ నాయకులు ఫిర్యాదు చేసినట్లు వినికిడి. దీనికి తోడు ఒక జర్నలిస్టుపై అనుచితంగా ప్రవర్తించి అధిష్టానం దష్టిలో చెడ్డ పేరు తెచ్చుకున్నాడు. ఈసారి ఆయన టికెట్ ఇస్తే మేము సహకరించమని మిగతా నాయకులు బహాటంగానే చెప్తున్నారు దీంతో అధిష్టానానికి మళ్ళీ టికెట్ ఎవరికి ఇవ్వాలో ఆలోచనలో పడ్డట్టు సమాచారం.

ఇలా గతంలో మంచి మెజారిటీతో గెలిచిన స్థానాలన్నీ ఇప్పుడు స్వ పక్ష నాయకుల గ్రూపు తగాదాలతో అధికార పార్టీ ఒక్కరి బిక్కిరి అవుతుంది ఎన్నికల మరో ఐదు నెలల్లో రాబోతున్నాయి ఇప్పటికైనా అది నాయకులు ఈ జిల్లాపై దష్టి పెట్టి గ్రూపు తగాతలను పరిష్కరించకపోతే అధికార పార్టీకి ఎదురు దెబ్బ తగలక మానదు.

టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్‌ను కలిసిన జిల్లా గ్రామీణ వైద్యులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



హైదరాబాద్‌లోని కోటిలోని తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీస్‌అండ్ ఇన్ ఫ్ర్యాచర్ డెవలప్‌మెంట్ కోఅపరేషన్ పారామెడికల్ బోర్డు కార్యాల యంలో రాష్ట్ర వైద్యాశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు బుధవారం టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రభుత్వఅధికారులతో ఆర్ ఎంపీ, పీఎంపీ శిక్షణతరగతులు, సమస్యలపైచర్చలు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్నిసంఘాల రాష్ట్ర నాయకులతోపాటు భూపాలపల్లి జిల్లాకు చెం దిన గ్రామీణ వైద్యులు హాజరై చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటోజు వెంకట నారాయణ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్, జిల్లా అధికార ప్రతినిధి చేపూరి రాజేందర్‌లు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేత

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ తల్లి పున: ప్రతిష్ట ఆలయం నిర్మాణం కోసం గణపురం వాస్తవ్యులు రాచర్ల సరోజన, ఆనందం దంపతులు బుధవారం రూ.1,00,116(ఒక లక్ష 116)ల చెక్కును అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా ఆనందం దంపతులు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ పోచమ్మతల్లి ఆలయ పున:ప్రతిష్ట నిర్మాణ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్‌గౌడ్, గణపురం సర్పంచ్ కమిటీ గౌరవ అధ్యక్షులు నారగాని దేవేందర్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు మోటపోతుల శివశంకర్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్, పాశికంటి రామకృష్ణ, రౌతు కిషోర్, కొయ్యల గౌతమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అరేవాగు బ్రిడ్జిపై అడుగుకో గుంత.. ఆందోళనలో ప్రయాణికులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామపరిధిలోని అరేవాగు బ్రిడ్జిపై అడుగుకో గుంత ఏర్పడి బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. ఇటీవల వారం రోజులు కురిసిన భారీ వర్షాలకు అరేవాగు వంతెనపై ఉధృతంగా ప్రవహించడం ఇందుకు తోడుగా చిన్న ఓదాల ఇసుక రిచ్ లారీలు అధిక లోడుతో వెళ్లడం ద్వారా వంతెనపై భారీగుంతలు ఏర్పడ్డాయి. వంతెనపై గుంతలు ఏర్పడి, పిల్లర్ల మధ్యలో రాళ్లు తేలి బ్రిడ్జి ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. వంతెనపై సిమెంట్ పోయి ఏర్పడిన గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులకు కనిపించడం లేదు. దీంతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాత్రివేళల్లో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న పరిస్థితి.నిత్యంఈవంతెనపై నుంచి తాడిచెర్ల, మల్లారం, చిన్న తూండ్ల గ్రామాల ప్రయాణికులు కొయ్యూర్ మీదుగా కాటారం, మంథని వెళ్తుంటారు. ప్రమాదాలు జరగకముందే సంబంధించిన ఆర్‌అండ్‌బి అధికారులు వంతెనకు మరమ్మత్తులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉప్పొంగిన మొరంచవాగు నిలిచిపోయిన రాకపోకలు



నవతెలంగాణ-గణపురం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మోరంచవాగు ఉప్పొంగి పొర్లుతుంది. వెళ్తుర్లపల్లి అప్పయ్యపల్లి గ్రామాల మధ్యలో ఉన్న మోరంచవాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవెల్ వంతెన ఉండడంవల్ల మోరంచ ఒక్కసారిగా ఉప్పొంగడం వల్ల అప్పయ్యపల్లి, కొండాపురం, బంగ్లా పల్లి గుర్రంపేట, కొండపల్లి, తదితర గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి దూరమయ్యారు.

రాష్ట్రంలో రెడ్ అలర్ట్

రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు.. వాతావరణ శాఖ వెల్లడి

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. రానున్న ఐదు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో రాష్ట్రంలో రాగల ఐదురోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉత్తర తెలం గాణాలోని పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఈనేపథ్యంలో ఉమ్మడి మహ దేవపూర్ మండలంలో ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణ, మహారాష్ట్రలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో కాళేశ్వరం వద్ద క్రమంగా వరద ప్రవాహం పెరుగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కు గోదావరి, ప్రాణహిత వరద పోటెత్తడంతో 421730 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 46 గేట్లు ఎత్తి 384450 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సర్పంచ్‌పై దాడి అమానుషం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

సర్పంచ్‌పై దాడిచేయడం అమానుషమని మండలంలోని సూరారం గ్రామస్తులు ఆరోపించారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలో ని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలం లోని సూరారం గ్రామ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డిపై పలువురు దాడి చేయడం అమానుషమని గ్రామ సర్పంచ్‌కే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నచిన్న విషయాలను గొడవలు పడుతూ సర్పంచ్ స్థాయి గల వ్యక్తిపై మూకుమ్మడిగా దాడిచేసి గాయపరచడం, గ్రామంలో గొడవలు సృష్టించి ప్రశాంత వాతావరణాన్ని భంగపరచడానికి సంకేతమన్నారు. సర్పంచ్ స్థాయి గల వ్యక్తిపై దాడి చేసిన వారు రాబోయే రోజుల్లో ఎవరిపైనైనా దాడి చేయవచ్చని, సర్పంచ్‌పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు అన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి గ్రామస్తుల నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు.

అటో డ్రైవర్ నిర్లక్ష్యంతో చెట్ల పొదల్లోకి తీసుకెళ్లిన కారు

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం మేడిపల్లి శివా రులోని ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే హైద రాబాద్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులతో కాళేశ్వరం దేవస్థానానికి వెళ్తున్న కారు మేడిపల్లి శివారులోని ప్రధాన రహ దారిపై ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో డ్రైవింగ్‌తో ఆటోను తప్పించబోయి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయా లయ్యాయి. క్షతగాత్రులను మహదేవపూర్ హాస్పి టల్ కి పంపించినట్లు తెలి పారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ మహిళ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా పని చేయాలని మహిళ మండల అధ్యక్షురాలు జాడి కీర్తిబాయి అన్నారు. బుధవారం మండలంలోని యత్నారం గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి కీర్తి ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ మహిళ కమిటీ అధ్యక్షురాలుగా పులియాల లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా నునావత్ కౌసల్య, ప్రధాన కార్యదర్శిగా కోడి పోసక్కలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు కీర్తి బాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడి రాజయ్య, యత్నారం సర్పంచ్ చీడం సుగుణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్ద ల కిష్టయ్య, బీసీసెల్ అధ్యక్షుడు బండి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి యాల సమ్మయ్య, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు కోడి లచ్చయ్య, వార్డు మెంబర్ ముక్కెర లావణ్య, నాయకులు పులియాల రాజబాబు, తమ్మటి శోభన్ బాబు, చిడం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

సెల్ నంబర్ 9100678543కు వాట్సప్ ద్వారా వివరాలు పంపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు ఆగస్టు 5 వరకు పంపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా డీపీఆర్‌వో శ్రీధర్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఈడీఎం శ్రీకాంత్‌లతో కలసి ఇంటింటా ఇన్నోవేషన్-2023 సంవత్సరానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్ సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నంబర్ 9100678543 కు వాట్సాప్ చేయాలని తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 5 అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలోడీపీఆర్‌వో వంగరి శ్రీధర్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అండగా జీఎంఆర్‌ఎం ట్రస్ట్ సేవలు



వంద పడకల ఆసుపత్రిలో నిత్య అన్నదానం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పేద ప్రజలకు అండగా జీఎంఆర్ఎం ట్రస్టు సేవలు నిరంతరం కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగానే వంద పడకల ఆసుపత్రిలో నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తెలిపారు. బుధవారం 100 పడకల ఆస్పత్రిలో రోగుల బంధువులు నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భోజనం వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా దవాఖానకు చికిత్స కోసం వస్తున్న ఎంతో మంది రోగుల బంధువులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేయ డం చాలా గొప్ప విషయమన్నారు. పేద ప్రజలు, మహిళలు భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు. యువతీయువకుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జీఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతమ్ రెడ్డి పర్యవేక్షణలో ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రూప్స్, ఎస్సై, పిసి, ఉచిత భోజన సదుపాయంతో పాటు ఏసి క్లాస్ రూములలో హైదరాబాద్ స్థాయిలో కోచింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. ఇప్పటికీ సుమారు 20 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని, ఎస్సై, పిసి అభ్యర్థులు సుమారు 150 మంది క్వాలిఫై అయ్యారని తెలిపారు. మంచి పౌష్టికాహారంతో పాటు ఫిజికల్ కోచింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. వారిలో చాలామందికి ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి లైసెన్సులు అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా మహిళలకు కోలాటంలో నైపుణ్యాలు నేర్పించిన ఘనత గండ్ర దంపతులకు దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో గండ్ర యువసేన నాయకులు దేవర ముత్తు, గమళ్ళ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అంకితభావంతో పని చేయాలి

మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం



మండలంలో పనిచేస్తున్న అధికారులు అంకితభావంతో పనిచేయాలని జెడ్పీటీసీ గండ్ర పద్మసత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావటి రజితరవీందర్. అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి హాజరైన జెడ్పీటీసీ గండ్ర పద్మ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్య సిబ్బంది అప్రమత్తమై ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని, కలుషిత నీరూ తాగవద్దన్నారు. వేడి చేసిన నీటిని తాగాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది గ్రామాల్లోని సబ్ సెంటర్‌లకు ప్రతిరోజు వెళ్లాలన్నారు. అలాగే కరెంటు నిరంతరం ఉండేలా చూడాలన్నారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. రైతులు ఏపంటలు సాగు చేసు కోవాలో ముందస్తుగా ప్లాన్ చేసుకోవాలన్నారు. రైతులు ఎరువుల దుకాణాల్లో మంచి విత్తనాలు కొనేవిధంగా చూడాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు ఎరువుల షాపులను తనిఖీ చేసి నాసిరకం ఎరువులు లేకుండా చూడాలని తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటరమణను నిలదీశారు. అలాగే గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి. తహసిల్దార్ సతీష్ కుమార్, ఇన్‌ఛార్జ్ ఈవోపీఆర్‌డీ హరిశ్చంద్రా రెడ్డి. అంగన్‌వాడీ సూపర్వైజర్ లక్ష్మి, ఏవో సతీష్, ఏఈఓ మౌనిక, ప్రణయ్ ఇన్‌ఛార్జ్ ఎపిఓ రాజు, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మూడు గంటలు కావాలా.. మూడు పంటలు కావాలా

ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ కుట్రలను రైతులు గమనించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ చెప్తున్నట్లుగా వ్యవసాయానికి మూడు గంటల ఉచిత విద్యుత్ కావాలా..? లేక కేసీఆర్ అవలంభిస్తున్న మూడు పంటలు కావాలా... రైతులు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గోనే శ్రీనివాసరావు, పీఏసిఎస్ చైర్మన్ ప్రకాష్‌రావు, మంథని మార్కెట్ చైర్మన్ అనంతరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొయ్యూరు రైతువేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటలు ఉచిత విద్యుత్ చాలని హేళన చేస్తున్నాడని విమర్శించారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు మాటలకు కొనసాగింపుగా రేవంత్ తెలంగాణ వ్యవసాయాన్ని ధ్వంసం చేయడానికి కుట్ర పన్నుతున్నాడన్నారు. ఒకవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజును చేయడమే లక్ష్యంగా 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయంగా రైతు బంధు, రైతు మృత్యువాత పడితే ఆయన కుటుంబానికి అండగా నిలవడానికి రైతుబీమా అమలు చేస్తుంటే కాంగ్రెస్ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు.

తెలంగాణ ఏర్పడ్డదే రైతులకు సాగునీటి వివక్ష, కరెంట్ కోతలు, నిధులు, నియామకాలపై కాగా ఆంధ్రోళ్లకు వత్తాసు పలికే రేవంత్‌రెడ్డి తిరిగి తెలంగాణను ఎడారిగా మార్చే కుట్రలకు తెరలేపాడని విమ ర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, 24 గంటల కరెంట్‌తో మరో 60 లక్షల ఎకరాలకు నీటి కొరతను తీర్చి రైతు పండి ంచిన ప్రతి గింజను కేంద్రం కొన్నా కొనకున్నా కొనుగోలు చేసి వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్న ఘనత కేసీఆర్ సర్కార్‌దని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గణపురం ఎస్సై బదిలీ

నవతెలంగాణ-గణపురం

గణపురం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అభినవ్ బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో ఈబదిలీలు జరిగాయి. 14 నెలలుగా గణపురం పోలీస్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకున్నాడు అన్ని పార్టీల నాయకులకు ప్రజా ప్రతినిధులకు ప్రజలకు తోటి సిబ్బందికి అందుబాటులో ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు బదిలీలో కాటారం పోలీస్ స్టేషన్‌కు హౌస్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యాడు. బదిలీ విషయం తెలుసుకున్న ప్రజాప్రతి నిధులు ప్రజలు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిశారు.



రైతుల కోసం ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిందే కాంగ్రెస్

రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి బుర్ర రమేష్‌కు లేదు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీయేనని, వచ్చే ఎన్నికల్లో గెలిచి మాకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్‌పై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఫైర్ అయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దేవన్ మాట్లాడుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ విలేకరుల సమావేశంలో మా నాయకుడు రేవంత్ రెడ్డి పై మాట్లాడిన మాటలు సరికావని, రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి రమేష్ గౌడ్‌కు లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని, లేకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈవిలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లానాయకులు అంబాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు కాగితోజు రమణాచారి, గజవెల్లి అర్జున్, వెంకీయాదవ్, మాచర్ల సంతోష్, మైనార్టీ సెల్‌నాయకులు ఫాజిల్, నారాయణ, పుల్ల మహేష్, తోట రంజిత్, నగునూరి రజినీకాంత్‌గౌడ్, చుంచుల మహేష్, బేతి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌లో భారీ వర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైనా తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగినట్లుగా బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ మైన్ మేనేజర్ కెఎస్ఎన్ఆర్ మూర్తిసీపీఆర్వో మల్లేష్‌లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 15 నుంచి 18 వరకు 2,8000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కేవలం 9,320 టన్నుల బొగ్గు మాత్రమే వెలికి తీయడం జరిగిందన్నారు. మిగిలిన 18,680 టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందన్నారు. అలాగే 4,40,000 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు జరగాల్సి ఉండగా గత నాలుగైదు రోజులుగా కురు స్తున్న వర్షాలతో ఓసిపిలోకి నీరు చేరి కేవలం 1,55,494 క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు మాత్రమే జరిగాయని చెప్పారు.

భూపాలపల్లి ఆర్డీవోగా రమాదేవి

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి ఆర్డీవోగా రమాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమించబడిన నూతన ఆర్డీవో రమాదేవి బాధ్యతలు స్వీకరించి అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆర్డీవోను కలిసిన ఏఎమ్మార్ సిపిఆర్వో

మల్హర్‌రావు: భూపాలపల్లి జిల్లా ఆర్డీఓ శ్రీనివాస్ ఇటీవల ములుగు జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన రామదేవిని బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ సిపిఆర్వో మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ రిజిస్ట్రార్

భూపాలపల్లి టౌన్ : బదిలీలలో భాగంగా ములుగు నుండి భూపాలపల్లి జిల్లా ఆర్డీవోగా కూతాటి రమాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవోను వారి కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మోకు దెబ్బ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివశంకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ రాష్ట్ర మోకుదెబ్బ సంఘం జయశంకర్ జిల్లాప్రధాన కార్య దర్శిగా భూపాలపల్లి మండలం పెద్దా పూర్ గ్రామానికి చెందిన గట్టు శివశంక ర్‌గౌడ్‌ను నియమించినట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్క వీరస్వా మిగౌడ్ తెలిపారు. బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈసం దర్భంగా శివశంకర్ మాట్లాడుతూ గౌడకుల వృత్తుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.రాబోయే రోజుల్లో జిల్లాలో గౌడ హక్కుల కోసం కార్మికులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి బుధవారం తనిఖీ చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలు పీఎస్ తిరుమలపురం, వెంకట్రావుపల్లి, నవాబుపేట,ఎలేటి రామయ్యపల్లి, నవాబు పేట పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయు ల హాజరును పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో విద్యా బోధన బోధించే విధంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల నవాబుపేట(హెచ్‌డబ్ల్యూ) పాఠశాలలో ఒకటవతరగతి విద్యార్థులకు పలకలను, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసునపు కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు దొడ్డ ఆదర్శ్, సిఆర్పీలు అజ్మీర రాజు, సుదగాని నరేష్‌లు పాల్గొన్నారు.

సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం



పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టిఎస్‌సీపీఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు ఎండి దిల్షాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగమూర్తి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాంబాబులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యో గులను పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల వృద్ధాప్య భవిష్యత్తును పెట్టుబడి దారి దళారి చేతిలో పెట్టిందన్నారు. ఈదళారి పెన్షన్ విధానం సిపిఎస్ కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం అంతమొందించాలనే పంతంతో చేపడుతున్నదే పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర అన్నారు. జూలై 16 నుండి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుండి ఈయాత్ర ప్రారంభ మైందన్నారు. జులై 31న యాదాద్రిలో ముగుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బుచ్చన్న, వీరేశం. గణపురం మండల బాధ్యులు రమాకాంత్ రెడ్డి. జూనియర్ అసిస్టెంట్ సందీప్, చైర్మన్ రఘు. బొమ్మ కంటి వెంకటేష్, ఏఎస్ఓ చైతన్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్యాం ప్రసాద్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి యందు తెలుగు, ఇంగ్లీషు, వాణిజ్య శాస్త్రము, రాజనీతి శాస్త్రము, కంప్యూటర్ సైన్స్ బోధించుటకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కనీసం 55శాతం, (ఎస్సీ, ఎస్టీలకు 50శాతం) మార్కులతో పూర్తి చేసి ఉండవలెను. నీట్, సెట్, పీహెచ్‌డీ, అనుభవము గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు జులై 22వ తేదీ శనివారము సాయంత్రము 4 గంటలలోగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సంబంధిత ధృవీకరణ పత్రాలను జిరాక్స్‌తో జతపరచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్, పలిమెల మండలాల్లోని రైతులు ఉచిత న్యాయసేవా అధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రిలీగల్ ఎయిడ్ క్లినిల్ (పీఎల్‌వీ) పారా లీగల్ వాలంటీర్లు చీర్లవంచ రజని, గట్టు సందీప్ రాజ్‌లు రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వారు మాట్లాడుతూ.. మండలంలోని రైతులు వారి భూ సమస్యలతో పాటు వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే ఉచిత న్యాయ సేవ, సలహాలు పరిష్కారం కోసం పారా లీగల్ వాలంటీర్లను సంప్రదించాలని వారు సూచించారు.

అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఉన్నత విద్యా కళాశాల కమీషనర్, తెలంగాణ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహదేవ్‌పూర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ క్రింది పోస్టులకు దరఖాస్తులు సమర్పించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.రహత్‌ఖనం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటిలో సబ్జెక్టుల వారీగా తెలుగు ఒకటి-1, కామర్స్ ఒకటి-1, ఎకనామిక్స్ ఒకటి-1 కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ ఒకటి-1, మొత్తం నాలుగు(4) పోస్టులకు 2023 -24 సంవత్సరానికి గాను బోధించుటకు ప్రాధాన్యత, ఒకవేళ నెట్/ స్లెట్ /సెట్/ పిహెచ్‌డీ వారు లేని పక్షంలో పీజీ పూర్తి చేసిన వారికి అవకాశం ఉంటుందన్నారు. అర్హత అనుభవం ఉన్నవారు తమ తమ దరఖాస్తులను ఈ నెల 21వ తేదీ లోపల కళాశాల పనివేళలో రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో సమర్పించాలి. ఇంటర్వ్యూకు ఈనెల 22న భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు అభ్యర్థులు హాజరు కావాలని పేర్కొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



నవతెలంగాణ-కాజీపేట

మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల సీఓఈ నందు 2020-22 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసి అత్యున్నత కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు రుతుజా, భవాని, దీపికలు నిట్ తాడేపల్లి గూడెంలో సీటు సాధించి విద్యనభ్యసిస్తున్న సందర్భంగా ఒక్కరికి రూ.40వేలు నగదు బహుమతులను రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు దీవెన, శ్రావణి, అభినయసిరి, శృతి, హర్షిత, అర్చనలకు రూ.25 వేల నగదు బహుమతిని గురుకుల సొసైటీ అందించగా నగదు బహుమతులను జిల్లా కలెక్టర్ స్నిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు త్రీ డి మిర్రర్ ల ఏర్పాటు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కొంకపాక గ్రామంలో మూలమలుపులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రయాణీకులు అవస్థలు పడుతు ప్రమాదాలకు గురవుతున్న క్రమంలో ఇకనుండి ప్రమాదాలు జరగాకూడదని రెండు ప్రమాదకరమైన మూలలవద్ద గ్రామ పంచాయతీ నిధుల ద్వారా త్రీ డి మిర్రర్‌లు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ వర్కాల రమేష్, ఉప సర్పంచ్ రంగు రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, వివేక్, కృష్ణమూర్తి, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాలాలను పరిశీలించిన చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్రంలో కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో నయీంనగర్ పెద్దమోరీని రాజాజీనగర్‌లోని నాలాలను అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు ఎవరు ఉండకూడదని వారి కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది అన్నారు. భారీవర్షం కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే తనకుగాని కార్పొరేషన్‌లో ఏర్పాటుచేసిన 18004251980, 9701999645 టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రాదించాలి అని సూచించారు. విద్యుత్ తీగలు తెగడం, పాత గోడలు కూలడం వంటి ప్రమాదాలు పసిగట్టాలి.ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉంది అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా , ఆర్డిఓ వాసు చంద్ర, ఎంహెచ్ఓ రాజేష్, ఈఈ రాజయ్య, కార్పొరేటర్లు,సోదకిరణ్, చాడస్వాతి, డివిజన్ అధ్యక్షులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుత సమావేశాలలో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

బీహెచ్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు టీ.వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ



ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలోనే చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. కేంద్రంలో ఎన్డీఏ నేతత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా బీసీల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నదని దేశ జనాభాలో 56శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమన్నారు. బీసీలజనాభాకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించడంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం బీసీల డిమాండ్లపై దష్టి సారించాలని బీసీల సంక్షేమానికి, అభివద్ధికి ప్రత్యేకంగా రూ.2 లక్షలకోట్లు కేటాయించాలని, దేశ జన గణనలో బీసీల కులగణన చేపట్టాలని ,కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును వెంటనే చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. లేనిచోబీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

స్పోర్ట్స్ స్కూల్స్‌కు 11 మంది ఎంపిక



నవతెలంగాణ-పర్వతగిరి

అకింపేట, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు జరుగుతున్న ఎంపిక లో రాష్ట్ర స్థాయికి పర్వతగిరి మండలం నుండి 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి బుధవారం తెలిపారు. వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా పర్వతగిరి మండలం నుండే రాష్ట్రస్థాయికి 11 మంది ఎంపిక అవడం అభినందనీయమని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు మండలవిద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ రావు, మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి లు అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో పర్వతగిరి ప్రాథమిక పాఠశాల నుండి నాగరాణి, ఆర్డీఎఫ్ రోళ్లకల్ పాఠశాల నుండి ఎంచల్, ప్రేరిత, జగదీష్, శ్రీ విద్య ఆర్డీఫ్ కల్లెడ పాఠశాల నుండి అయుషి, శ్రీ విత, నిత్యవర్ధిని, ప్రేరిత విజ్ డం పాఠశాల నుండి రాంచరణ్, విశ్వజెనిత్ పాఠశాల నుండి కళ్యాణ్ రామ్, అరుణ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం డి జలీల్, పర్వతగిరి మండల పీఈటి లు అనీల్ కుమార్, రవీనా, లింగమూర్తి, కుమార్, రమేష్,రాజు, పీయస్ పర్వతగిరి హెచ్ ఎం చంద్రమౌళి, విశ్వ జెనిత్ స్కూల్ హెచ్ ఎం హరికుమార్ ఎమ్మార్సి సిబ్బంది శిల్ప, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్టులో జలకళ - 17 ఫీట్లకుచేరిన నీరు

నవతెలంగాణ-శాయంపేట

ఇటీవల ఎగువ ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చలి వాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరుచేరి నిండుకుండలామారి జలకలను సంతరించుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో17 ఫీట్ల నీటి మట్టం చేరుకుంది. ప్రాజెక్టులోకి మరొక ఫీట్ నీరుచేరితే అలుగుపడే అవకాశాలు ఉన్నాయి. ఎడతెర పి లేని వర్షాలకు మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలోని చెరువులు, కుంటలలోకి నీరు చేరి జలకలను సంతరించుకున్నాయి. ఈ ఏడాది వర్షాకాలం నెల 15 రోజులు వెనక్కి వెళ్లినప్పటికీ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటలు నిండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు తగ్గుముఖం పడగానే వరి నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం



జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడలేదని వ్యక్తి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బుధరావుపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ పిట్టల తిరుపతి అందించిన వివరాల ప్రకారం బుధరావుపేట గ్రామానికి చెందిన గొల్లపెల్లి జీవన్ (26) వత్తిరీత్యా కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడని, జీవితంలో ఉన్నతస్థాయిలో స్థిరపడలేకపోయాను అనే మనస్థాపనతో మద్యానికి బానిసై బుధవారం గడ్డి మందు సేవించగా గమనిం చిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ తెలిపారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎస్ఆర్ వారి సహకారంతో కేఎన్ఆర్‌సీ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మున్సిపాల్‌తో సహా ఆరు మండలాలు కలిపి ఒక్కో మండలంలో పది సెంటర్ల చొప్పున సెంటర్‌కు 50 మంది చొప్పున 3,500 మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణతో పాటు ఉచితంగా మిషన్లను అందజేశారు. కుట్టు మిషన్లను జూలై 24న మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శిక్షణ పొందిన వారికి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, క్లస్టర్ బాధ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, మహిళా సమాఖ్య సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు అండగా బుద్ధభవన్ నిర్మాణం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవిష్యత్ తరాలకుఅండగా బుద్ధభవన్‌ను తీర్చి దిద్దుతామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమ కొండలోని కుమార్‌పల్లిలో గల భగవాన్ బుద్ధభవన్ పునర్నిర్మాణ సమీక్షసమా వేశంలో వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధ భవన్‌ను పవిత్రంగా, ప్రజల శ్రమదానంతోని, కలిసికట్టుగా, ఐక్యతతోనే నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అందుకే ఇప్పటి వరకు చెక్కుచెదరలేదని, అందరిలో ఐక్యత,ప్రేమ చాటినటువంటి మహనీయులు బీఆర్ భగవాన్‌దాస్ అని, అంబేద్కర్ ఆలోచన విధానంతో ఈ ప్రాంతంలోని అనేక మంది యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిన భవన్ ఈ బుద్ధభవన్ అన్నారు. ఇక్కడ అనేక మందికి క్రీడలు, వయోజన విద్య, ఉపాధి అవకాశాల కోసం వసతి కల్పించి ఎంతగానో తోడ్పడ్డారన్నారు. బుద్ధభవన్ 75ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భం గా పునర్ని ర్మాణం పనులు చేపట్టే విధంగా ఇక్కడికి వచ్చానని అన్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునేలా పొందు పరచాలన్నారు. పునర్నిర్మాణ కమిటీ, అభివద్ధి కమి టీ పనిచేయాలన్నారు. ఇదేకాకుండా యూత్ కమిటీ, మహిళా కమిటీ కోసంకూడా నిర్మాణం చేపడతామ ని తెలిపారు. రాబోయే తరానికి ఆదర్శంగా ఉండే విధంగా నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్.లెనిన్, డాక్టర్ అంబేద్కర్, సార య్య, శ్యామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌కార్డు అప్డేట్ చేసుకోవాలి : కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



ఆధార్‌కార్డును అప్డేట్ చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదేళ్ల కంటే ముందు ఆధార్‌కార్డు పొంది ఇప్పటివరకు అప్డేట్ చేసుకోని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అప్డేట్ చేసుకోవాలి అన్నారు. ఇందుకోసంజిల్లాలో18ఆధార్ సెంటర్లుఉన్నాయని. ఇందులో కొత్తఆధార్ ఎన్‌రోల్‌మెంట్, బయోమెట్రిక్ అప్‌డేషన్, డెమోగ్రాఫి అప్‌డేషన్, మ్యాండేట్రీ బయోమెట్రి అప్‌డెషన్, డాక్యుమెంటేషన్ అప్‌డెషన్ చేస్తారన్నారు. డబ్ల్యుఓ, డీఈ ఓ, ఎల్‌డీఎం, డీఎంహెచ్ఓ, ఈసేవ జిల్లా కో-ఆర్డినేటర్, సూపరింటెండెంట్ ఆఫ్, పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన అధికారులు వారి దగ్గర ఉన్న ఆధార్ కిట్స్ ద్వారా వారి శాఖ పరిధిలో గల ఉన్న కొత్త ఎన్‌రోల్‌మెంట్ అప్ డెషన్, బయో మెట్రిక్ అప్ డేట్ తదితర ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశం లో యూ ఏ ఐ డీ అసిస్టెంట్ మేనేజర్ వినయ్, ఈడీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని దండగ చేసిన పాపం కాంగ్రెస్‌దే : చల్లా



నవతెలంగాణ-నడికూడ

నాటి అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయకుండా వ్యవసాయాన్ని దండుగ చేసి పాపం మూటగట్టుకున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్ అసమర్థ, దుష్ట పాలన వల్ల రైతులు ఆరోజుల్లో అరిగోస పడ్డారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతంపాడారు. అయినాఇంకాబుద్ధిరాలేదని రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడన్నారు. వ్యవసాయానికి కేవలం 3 గంటల కరెంటు చాలనీ. ఒక గంట కరెంటుతో ఒక ఎకరం పారించవచ్చని వ్యవసాయం గురించి తెలిసి వారు మాట్లాడే మాటలేనా? కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వు కుంటున్నారన్నారు. నవ్వులపాలైన ఆ పార్టీని పాతాళంలో పాతిపెట్టాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టులు కట్టి, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సిఎం కేసీఆర్అన్నారు. కోతలులేని నాణ్యమైన కరెంట్ అందిస్తే పంటలతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

మండల కేంద్రంతోపాటు రాయపర్తి గ్రామాలలో కేఎన్ఆర్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. త్వరలోనే కేఎన్ఆర్ సంస్థవారి సహకారంతో నియోజకవర్గంలో అన్ని గ్రామాల మహిళల కోసం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసి శిక్షణ పొందిన వారికి ఉచితంగా నూతన కుట్టుమిషన్లు కూడా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కేఎన్ఆర్ సంస్థ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం నడికుడ మండలం రాయపర్తి గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళ, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు, అంతర్గత సీసీ రోడ్లు ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జెడ్పీటీసీ సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, జిల్లా రైతుబంధు కో-ఆర్డినేటర్ బిక్షపతి, మార్కెట్ చైర్మన్ సారంగపాణి, మండల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రైతు కోఆర్డినేటర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచ్‌లు ఊరరవీందర్‌రావు, రావుల సరిత రాజిరెడ్డి, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బయోపిక్ కంపెనీ వద్దు, స్టోన్ క్రషర్లను మూసివేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-ఆత్మకూర్



కటాక్షపూర్ గ్రామంలో స్టోన్ క్రషర్ల బోర్‌బ్లాస్టింగ్ దెబ్బలకు గృహాలు దెబ్బతింటున్నాయి, అనారోగ్యాలు గురవుతున్నామని వాటిని మూయించి ప్రాణ బిక్ష పెట్టాలంటూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆత్మకూరు మండలం కటాక్షపురం గ్రామంలో ఓరుగల్లు బయోఫీల్ అనే కంపెనీ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికే స్టోన్ క్రషర్ బోర్ బ్లాస్టింగ్ దెబ్బలతో వెలువడే విషవాయువును పీల్చుకొని కటాక్షపురం హౌస్‌బుజుర్గ్ గ్రామాల ప్రజలు క్యాన్సర్‌లాంటి మహమ్మారి బారిన పడుతున్నారని చిన్నపిల్లలు అనారోగ్యాలతో తల్లడిల్లుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో క్రషర్‌ను మూసివేయాలని ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరైనా చొరవ చూపి మాకు న్యాయం చేయాలని కొత్తగా ఓరుగల్లు బయోఫియాల్ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల గ్రామాలు వల్లకాడవుతాయని జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు మొరపెట్టుకున్నారు.

సర్పంచ్‌లఫోరం రాష్ట్ర నాయకులు మచ్చిక యాదగిరి గౌడ్ ప్రజల అనారోగ్య పరిస్థితిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికే దేవాలయాల భూములు,లావణి పట్టాలు,ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని మీరు చోరవచూపి వాటిని రక్షించాలని ఆయన కోరారు. త్రికూట శివాలయము కాకతీయుల కాలంలో నిర్మించిన దేవాలయం బోర్ బ్లాస్టింగ్ దెబ్బలతో శిథిలమవుతుందని కలెక్టర్‌కు విన్నవించారు. ఇష్టారాజ్యంగా బోర్ బ్లాస్టింగ్ చేయడం మూలంగా దుమ్ముధూళి పీల్చుకున్న చిన్నపిల్లలు చదువుకునే వయసులోనే అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ మీరైనా చొరవ చూపండి నిరుపేద ప్రజలను రక్షించండి అని మొరపెట్టుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లో కొత్తకంపెనీలను ఇక్కడ ఏర్పాటు చేయనీయమని గ్రామస్తులు కలెక్టర్కు మొరపెట్టుకున్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో వార్డుసభ్యులు కుడుతాల రమేష్, ఓన్నల భిక్షపతి,గ్రామస్తులు కొమ్మిడి మోహన్ రెడ్డి, బాసిడి మహేందర్, ఎండీ.గఫూర్, సిరంశెట్టి సుమన్,రాజు నాయక్,ప్రశాంత్, శ్రీధర్, వెంకటేష్, సతీష్, హిబ్రహీం గ్రామ ప్రజలు అధికసంఖ్యలో ఉన్నారు.

వర్షంలోను కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె





నవతెలంగాణ-నెక్కొండ

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లాలని మా సమస్యలు పరిష్కరించే వరకు టెంటు కింద నుంచి కదిలేది లేదని సమ్మె విరమించేది లేదని గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడ భూక్యా నరేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు సాధనకై తెలంగాణ గ్రామ పంచాయతి కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె 14వ రోజు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కొనసాగిస్తున్నారు.మండలంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన పేపర్ స్టేట్మెంట్ కాకుండా రాష్ట్ర నాయకులతో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ తో లిఖితపూర్వక హామీ ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సాయిలు కారోబార్ భాష శ్రీనివాస్ కిషన్ రాధాకష్ణ గజ్జల శివరాజు, కిషోర్, సతీష్, వెంకటేశ్వర్లు, మదారు, హేమ, స్వరూప, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారి సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో కొనసాగారు. బుధవారం నాటికి సమ్మె 14వ రోజుకు చేరింది. కరోనా సమయంలో మహమ్మారి కరోనాను లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి గ్రామాలలో పారిశుధ్య పనులను చేపట్టామని కార్మికుల సంఘ మండల అధ్యక్షుడు కాసు యాకయ్య అన్నారు. పంచాయతీ సిబ్బంది స్థానంలో తాత్కాలిక సిబ్బంది ఏర్పాటు చేయడం బాధాకరమని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి అర్హత కలిగిన కారోబార్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలన్నారు. గ్రామాలనలో పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమని, అధికారులకు ప్రతి అవసరానికి గుర్తొచ్చేది పంచాయతీ సిబ్బంది అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గ్రామపంచాయతీలలో 80 శాతం మంది బుడుగు బలహీన వర్గాలు పనిచేస్తున్నారని అన్నారు.

రెండు మూడు నెలలు గడిచిన నెలసరి వేతనాలు కార్మికులకు సర్దుబాటు చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నగెల్లి ఉపేందర్, బిక్షపతి, వెంకటమ్మ, ఉస్మాన్, పాష, రాజు, కత్తి కుమారస్వామి, విజయ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి అండగా రైతుబీమా : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమా పథకం రైతు మరణానంతరం రైతు కుటుంబానికి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని వేపచెట్టు తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గుగులోతు భిక్షపతి ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును మృతుడి భార్య గుగులోతు పార్వతికి బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు అండగా ఉండాలని రైతు భీమా పథకాన్ని ప్రారంభించారని ప్రమాదవశాత్తు మరణించిన రైతుల కుటుంబాలకు రైతు బీమా పథకం ఆసరాగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, వేప చెట్టు తండా గ్రామ సర్పంచ్ భూక్య పద్మావతి వెంకన్న,వేపచెట్టు తండ గ్రామ పార్టీ అధ్యక్షులు మూడు రమేష్, నయీముద్దీన్ తదితరులు ఉన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాళ్

నవతెలంగాణ-పర్వతగిరి



ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి అని జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాళ్ అన్నారు.మండలంలోని చింత నెక్కొండలో బుధవారం ఆయిల్ ఫామ్ పంటలను ఆమె సందర్శించి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడారు. ఆయిల్‌ఫామ్ సాగుకురైతులు ముందుకు వచ్చిన యెడల ప్రభుత్వమే ప్రత్యేక సదుపాయాలు,ప్రోత్సాహం అందిస్తోందని చెప్పారు. మన నేలలు , వాతావరణం అనుకూలమైనదని తెలిపారు.అలాగే రైతులు ప్రతీ ఒక్కరూ రైతు భీమా చేసుకోవాలని దీనికి గాను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి పట్టాదారు పాసుపుస్తకాలు,ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుగల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌరపు రాకేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతిస్తే 3 గంటల కరెంటే : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నెక్కొండ



రైతాంగం కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మిఎన్నికల్లో మద్దతిస్తే వ్యవసాయానికి 3 గంటల కరెంట్ దిక్కవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నెక్కొండ మండలం బీఆర్ఎస్ శ్రేణులు పట్టణంలోని రైతు వేదిక వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉచితాలు వద్దంటూ రేవంత్ రెడ్డి పేదలకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. 3 గంటల కరెంట్ ఇస్తే చాలు అంటున్నాడని మళ్ళీ పాతరోజులు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే రైతులకు పవర్ కట్ అవుతుందని పేర్కొన్నారు. 24 గంటలు విద్యుత్ఇస్తే రైతులు తమకు అనుకూలమైన సమయంలో నీళ్ళు పెట్టుకుంటారన్నారు. రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒక పక్క బీజేపీ రైతుల మోటర్లుకు మీటర్లు పెట్టాలంటోంది, కాంగ్రెస్ 24గంటల విద్యుత్ వద్దంటోంది. ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని స్పష్టంగాఅర్థమవుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలతో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్నారు. కాంగ్రెస్ పార్టీ దళారుల కోసం పనిచేస్తే కేసీఆర్ రైతుల కోసం పనిచేస్తున్నారని, రైతులు మేల్కొని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు, బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మండల పంచాయతీ అధికారి రవి

నవతెలంగాణ-ఖానాపురం



జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి సూచించారు. మరోవారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో మండలంలో ఉన్న పొంగుతున్న వాగులు, నిండి ఉన్న చెరువు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో హెడ్‌క్వార్టర్లో ఉండాలన్నారు. కూలిపోయే ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అత్యవసరమైతే ప్రభుత్వ భవనాలను వాడుకోవాలని సూచించారు. వరద నీరు వచ్చే లోతట్టు ప్రాంతాలలో ఉన్న కాలనీలను గుర్తించి అవసరమైన మేర సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ సిబ్బంది సమ్మెలో కొనసాగుతున్నందున వారి స్థానంలో తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకొని పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా జలపాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉంటూ భారీ వర్షాల పట్ల జాగరూకత వహించాలన్నారు.

ఉద్యమకారులపై భౌతిక దాడులు చేస్తే సహించం

రాష్ట్ర రుణ విమోచన కమిటీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆత్మకూర్



తెలంగాణ ఉద్యమకారులపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులు దాడులు చేస్తే సహించేది లేదని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవా రం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలోని తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ బాబు మియా (చిరు) హోటల్‌పై పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి అనుచరులు దాడి చేయడంలో ధ్వంసమైన వాటిని పరిశీలించారు. వివరాలను మహమ్మద్ బాబుమియా ను అడిగి తెలుసుకున్నారు. నీకు నీ కుటుంబానికి నేను అండగా ఉంటానని దాడి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తానని నాగుర్ల భరోసానిచ్చారు. ఉద్యమకారులపై ఎవరైనా దాడులకు పాల్పడితే వారిని ఎట్టి పరిస్థితులు వదిలిపెట్టమని నాగుర్ల వెంకటేశ్వర్లు ఘాటుగా హెచ్చరించారు. పరకాల నియోజకవర్గంలో ఉద్యమకారులకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెంకల శ్రీనివాస్‌రెడ్డి, సత్యం,శ్రీకాంత్, రవి తదితర మండల నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దార్, ఎస్ఐ



నవతెలంగాణ-గూడూరు

వర్షాల ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎం.అశోక్ కుమార్, ఎస్సై రాణా ప్రతాప్‌లు సూచించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికార యంత్రంగానీ అప్రమత్తం చేశారు. నర్సంపేట గూడూరు మధ్యలో నేషనల్ హైవే 365 రోడ్డు నిర్మాణంలో అసంతృప్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం వద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందుచూపుతో గుంతలు పడ్డ రోడ్లను జెసిపితో క్లియర్ చేయించారు. కొత్తగూడా గుంజేడుకు వెళ్లే రహదారికి చిన్నల్లాపూర్ సమీపంలో డైవర్షన్ తీయగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. జాగ్రత్తగా వెళ్లాలని సూచనలు ఇచ్చారు గూడూరు మండల కేంద్రంలోని ఉధృతిని పరిశీలించారు. ఇది ఇంచు గ్రామాలైన మట్టేవాడ కొంగర గిద్ద, నేలవంచ, దొరవారి తిమ్మాపురం, ఉట్ల అటవీ ప్రాంతాల్లో గ్రామాలలో ప్రజలు వాగులు వంకలు ఉధృతి పెరిగే అవకాశం ఉంది. విద్యుత్తు వైర్లపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ప్రజలకు సూచించారు.

నిండు గర్భిణీలను జంపన్న వాగు దాటించిన రక్షక బృందం

అభినందించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

నవతెలంగాణ-ములుగు

జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు వరద ప్రాంతాలలో హుటాహుటిన సహాయ పునరావాస చర్యలు చేపడుతున్న జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖలో ఉన్న డిజాస్టర్ అండ్ రెస్క్యూ ఫోర్స్ టీం బుధవారం ఎలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన డబ్బా కట్ల సునీత, చేరుకల శ్రీమతి అను ఇద్దరు గర్భిణీ స్త్రీలు జంపన్న వాగు దాటలేక ఇబ్బందులు పడుతుంటే జిల్లా పోలీస్ డిజాస్టర్ అండ్ రెస్క్యూ టీం వద్ద కలిగిన అత్యాధునిక రబ్బర్ బోట్‌లో వారిని రక్షించి సిహెచ్సి ఏటూరునాగారం హాస్పిటల్ కు సురక్షితంగా తరలించారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, ఏటూర్ నాగారం సిఐ రాజు, ఎస్ఐ కృష్ణప్రసాద్, పోలీస్ డిపార్ట్మెంట్ డిజాస్టర్ రెస్క్యూ టీంను జిల్లా ఎస్పీ అభినందించారు.

గోదావరిలో పెరుగుతున్న వరద

పొంగుతున్న జిన్నాలవాగు...
గిరిజన గ్రామాలకు రాకపోకలు బంద్...
మైతాపురం వద్ద పాలెం ప్రాజెక్ట్ కాలువకు ఘండి...




వెంకటాపురంలో...


వాజేడులో...


గోవిందరావుపేటలో...


తాడ్వాయిలో...

నవతెలంగాణ-వెంకటాపురం

నాలుగు రోజులుగా ముసురులోనే ఏజన్సీ. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా తుపాకుల గుడెం సమ్మక్క సారక్క బ్యారేజ్ 45 గేట్లను ఎత్తినట్లు అధికారులు తెలిపారు.దాంతో పేరూరు వద్ద గోదావరిలో వరద ఉధృతి పెరుగుతుంది. దానికితోడువర్షపు నీటి కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండల పరిధిలోని బోదపురం పంచాయితీలోని జిన్నెలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో ఏజన్సీ గిరిజన గ్రామలైన సీతారామపురం, కలిపాక, ముత్తరాం, పెంకవాగు, కొత్తగుంపు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మండలంలోపాలెం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుండటంతో గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి విడిచి పెట్టారు. మైతాపురంవద్ద పాలెం ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు ఘండి పడింది దాంతో వరద నీరు రైతుల పొలాల్లో నుండి ప్రవహిస్తోంది. దాంతో పంట పొలాల్లో ఇసుక మేటలు వేసే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నీటి మట్టం పెరగడంతో గోదావరి పాయలో నీరు ప్రవహిస్తోంది. దాంతో గోదావరి లంకల్లో మేతకు వెళ్లిన పశువులు చిక్కుకునే ప్రమాదం ఉందని పశువుల కాపరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సహాయక చర్యల్లో ఏఎస్పి....

ఏటూరునాగారం ఐటీడీఏ : ములుగు జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండలంలోని చెల్పాక, వీరాపురం ముంపు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఎలిశెట్టిపల్లి వద్ద జంపన్నవాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచి పోయాయి. స్థానికులు బయటకు వచ్చే పరిస్థితి లేదని, అందుకోసం 150 మంది ప్రజలను చెల్పాకలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసి పునారావ కేంద్రాన్ని తరలిస్తామన్నారు. అలాగే ఇప్పటికే గర్భిణులు డెలవరీ సమయం దగ్గర పడడంతో వారిని ముందస్తుగా పది మందినీ సామాజిక ఆస్పత్రికి తరలించామన్నారు. ఎలిశెట్టిపల్లి వద్ద రెండు పడవలు ఏర్పాటు చేస్తున్నామని, ఒకటి ఎన్‌డీఆర్ఎఫ్ బృందం, మరొకటి పోలీసులది ఉంటుందన్నారు. అత్యవసరం అయితేనే పడవల సాయం తీసుకోవాలన్నారు. ఎవరు నడక మార్గంలో కూడా వాగు దాటే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు. లేకుంటే ఇళ్లకు పరిమితం కావాలని ఆమె కోరారు. అనంతరం చెల్పాకలోని ఆశ్రమ పాఠశాల తరగతి గదులు పరిశీలించి ముంపు ప్రజల పునరావాసానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ వీరస్వామిని ఆదేశించారు.అలాగే ముళ్లకట్ట వద్ద గోదావరి నది, రామన్న గూడెం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముళ్లకట్ట వద్ద గోదావరిని పరిశీలించారు. ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మండలంలోని ఎలిశెట్టిపల్లి వద్ద ఎన్‌డీఆర్ఎఫ్ బృందంతో కలిసి ఎలిశెట్టిపల్లి నుంచి గర్భిణులకు పడవల ద్వారా దాటించారు. అంతే కాకుండా కనుగుల వాగు వద్ద కూడా ఎవరు కూడా దాటకుంగా భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటడం, చేపలు పట్టడం, ఈతలు కొట్టడం చేయ రాదని ఏఎస్పీ ఆయా గ్రామాల ప్రజలను కోరారు. పోలీసులు 24/7 అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా ఉన్నాయని, ముంపు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు కావాల్సిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మండల కేంద్రంలో సీఈఓ...

ఏటూరునాగారం మండల కేంద్రంలోని 1వ వార్డులో వరద ముంపు ప్రాంతాలను జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపీడీఓ కుమార్‌తో కలిసి పరిశీలించారు. వరద ముంపు గురయ్యే ఇళ్లు, ప్రాంతాలను గుర్తించి నమోదు చేసుకున్నారు. కరకట్ట ఎక్కడైన బలహీనంగా ఉందా అని స్థానికులు నర్సింహరావు, వీరన్న, రమణయ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రంలోని యూత్‌ట్రైనింగ్ సెంటర్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందానికి ఆశ్రయం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ ఆధ్వర్యంలో కల్పించామని, విజయవాడ నుంచి 23 మంది వచ్చారని సీఈఓ తెలిపారు. కలెక్టర్ వెంట సీఈఓ ప్రసూనరాణి, ఎంపీడీఓ కుమార్, తహశీల్దార్ వీరస్వామి, ఎంపీటీసీలు కోట నర్సింహులు, జాడి లక్ష్మినారాయణ, సీఐ రాజు, ఎస్సై గుర్రం కష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శులున్నారు.

హై పవర్ పడవల ఏర్పాటు...

మండలంలోని షాపల్లి వెళ్లేదారిలో వట్టి వాగు, ఐలాపూర్ వెళ్లేదారిలో కుమ్మరి వాగు, బొగ్గుల వాగులు వేగంగా ప్రవహిస్తున్నాయి. ఇలా ఆ ప్రాంతాల్లో వాగులు ప్రవహిస్తుండడంతో అధికారులు సిబ్బందితో కలిసి వాగులు , వరదలను పరిశీలిస్తున్నారు. కాగా బుధవారం ఐటీడీఏ పీవో అంకిత్ వాగులను పరిశీలించారు.ఆయాశాఖల అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని అధికారులను ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల్లో పడవల ఏర్పాటు...

మండలంలోని చల్పాక వెళ్లే దారిలో ఎలిశెట్టి పల్లి గ్రామం వద్ద జంపన్న వాగు వేగంగా ప్రవహిస్తుండడంతో అధికారులు ఎన్‌డిఆర్ఎఫ్, పోలీస్ బృందాలను ఏర్పాటు చేయించారు. అత్యాధునికమైన రెండు హై పవర్ పడవలను ఏర్పాటు చేయించి ప్రజలను దాటిస్తున్నారు .

పునరావాస కేంద్రాల పరిశీలన...

వెంకటాపురం : గోదావరి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలో పర్యటించారు. అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు.మండల పరిధిలోని బోదపురం పంచాయితీలోని జిన్నెల వాగు ఉధృతిని స్వయంగా అధికారులతో కలిసి పరిశీలించారు.మండలంలో ముంపు బాధితులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల వివరాలు అధికారులను అడిగితేలుసుకున్నారు. అలుబాక, జిల్లాపరిషత్ పాఠశాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. పునరావాస కేంద్రంలో వరద ముంపు బాదితలకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.

అప్రమత్తమైన అధికారులు... ముంపు ప్రాంతాలలో పర్యటనలు...

వాజేడు : మండల లో వాగులు, చెరువులు, కుంటలు నిండు కుండలా మారి జలకళలతో సంతరించు కున్నాయి. రైతన్నల ఆశలు సిగురించాయి. మండలంలో గోదావరి నీటి మట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. పేరూరు వద్ద గోదావరి నీటి మట్టం బుధవారం 11.50 అడుగుల వరకు నీటి మట్టం పెరిగింది.గోదావరి వరద క్రమేపి పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.ముంపు ప్రాంతాలలో అధికారులు పర్యటిస్తూ ముందస్తు చర్యలకు ప్రణాళికలు వేస్తున్నారు.గోదావరి పరివాహక ప్రాంతాలలో ముంపు పొంచి వున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు.ములుగు జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి సత్యపాల్ రెడ్డి బుధవారం వాజేడు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పేరూరు సిడబ్ల్యుసి ప్రాంతాన్ని పరిశీలించారు.గోదావరి నీటి మట్టం పెరుగుదల గురించి అధికారులను అడిగి తెలుసుకుని జిల్లా అధికారులకు గోదావరి పెరుగుదల ప్రస్తుత నీటి మట్టం పై చరవాణిలో సమాచారం అందించారు.టేకులగూడెం వద్ద గోదావరి వరద ముంపుకు గురయ్యే జాతీయ రహదారిని పరిశీలించారు. అనంతరం బొగత జలపాతాన్ని సందర్శించారు.

ఏడతెరిపి లేని వర్షం పొంగి పొరలిన వాగులు

గోవిందరావుపేట : మండలంలోని దెయ్యాల వాగు, గుండ్ల వాగు, సల్లోరై, మంగలోరై , గౌరారం వాగు ప్రమాద స్థాయిలో ప్రవహించాయి. రైతులు జంతువులు దాటేందుకు వీలు లేకుండా ఉప్పొంగి ప్రవహించాయి. లక్నవరం చెరువులోకి బుధవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు 22 అడుగుల నీరు చేరిందని నీటిపారుదల శాఖ అధికారి హర్షద్ తెలియజేశారు. ఇంకా వాటర్ ఇన్ ఫ్లో కొనసాగుతుందని ఉదయం వరకు మరో రెండు అడుగులు పెరిగే అవకాశం లేకపోలేదని అన్నారు.మండలంలోని పలు కాలనీలోకి ఇళ్లలోకి నీరు చేరడంతో గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ప్రొక్లైన సహాయంతో సైడ్ డ్రైన్ కాలువలను శుభ్రం చేయించడంతో వరద నీరు తగ్గుముఖం పట్టింది. జిల్లాను రెడ్ అలర్టుగా ప్రకటించడం వల్ల అధికారులు కూడా రాత్రింబవళ్లు అప్రమత్తంగా ప్రజలను వర్ష పరిస్థితులను గమనిస్తున్నారు. మరో రెండు రోజులు వర్షం కురుస్తుందన్న వాతావరణ శాఖ ప్రకటనలతో అధికారులు ప్రజలను మరింత అప్రమత్తం చేశారు. పలు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.

బంధాల ఏజెన్సీ రహదారులు అధ్వాన్నం...

తాడ్వాయి : మండలంలోని బంధాల ఏజెన్సీలో రహదారులు మరింత అధ్వాన్నంగా మారాయి.కనీసం సైకిల్ మీద కూడా వెళ్లే అవకాశం లేకుండా పోయింది. బీఆర్ఎస్ అధికారం చేపట్టిన నాటి నుంచి సంక్షేమం అంటూ అభివృద్ధిని విస్మరించింది. రహదారుల దుస్థితిపై ప్రభుత్వం గానీ, ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులుగానీ దృష్టి సారించిన దాఖలాలు లేవు. బంధాల ఏజెన్సీలోని ఆదివాసి గ్రామాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. బంధాల గ్రామపంచాయతీ పరిధిలో బొల్లెపల్లి, బంధాల, పోచాపూర్, అల్లిగూడెం, నర్సాపూర్ (పిఎల్) ఆదివాసి గ్రామాల పరిస్థితి మరీ దారుణం. 108, 102, 104 వాహనాలు కూడా వెళ్లక రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి రోగులు గర్భిణీ స్త్రీలు పిల్ల తల్లులు బాలింతలు పడే బాధ వర్ణాతీతం. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాహనాలు నడువని ఏజెన్సీ ప్రాంతం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎం సి హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ పవన్, స్థానిక సర్పంచ్ ఊకే మోహన్ రావు, కొందరి స్థానికులతో కలిసి బుధవారం గుమ్మడి సాంబలక్ష్మి, చింత అనుష అనే ఆదివాసి గిరిజన నిండు గర్భిణీ స్త్రీలను ఒక ఆటోలో వాగులు, వొర్రెలు దాటుకుంటూ, అతి కష్టం మీద కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుండి 108 ద్వారా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జిల్లా వైద్యాధికారి అప్పయ్య, స్థానిక సర్పంచ్ ఊకే మోహన్ రావులు మాట్లాడుతూ గతంలో బంధాల ఏజెన్సీ రోడ్లను మరమ్మతులు చేయడానికి పది లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, ఫారెస్ట్ అధికారుల ధమనకాండతో బంధాల ఏజెన్సీ అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు మండిపడ్డారు. వర్షాకాలంలో ఆదివాసి గిరిజన స్త్రీలు పడుతున్న బాధను గ్రహించి ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు మేలుకొని బంధాల ఏజెన్సీలో పాత రోడ్లను మరల చేయడానికి అనుమతులు ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక శ్రద్ధ తోటి రోడ్లు మంజూరు చేయాలని మంజూరైన రోడ్లను దగ్గరుండి నిర్మించాలని స్థానిక సర్పంచ్ గ్రామస్తులు కోరారు.



కాంగ్రెస్ కరెంట్ కుట్రలపై ప్రతీ గ్రామాన చర్చ జరగాలి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ రైతాంగానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ కరెంట్ కుట్రలపై ప్రతీ గ్రామాన చర్చ జరగాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలోని రైతు వేదికలో మండల ఇంచార్జీ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డితో కలిసి రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చొరవ తీసుకొని వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్ ఇస్తుండగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని వ్యాఖ్యలు చేయడం రాజకీయ స్వార్థానికి నిదర్శనమన్నారు. రైతులకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఉచిత ఉచిత విద్యుత్ ఇవ్వద్దన్న కాంగ్రెస్ పార్టీకి రాజకీయ సమాధి తప్పదని అన్నారు. టిడిపి, కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక కష్టాలు పడ్డారన్నారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలపై గ్రామాల్లో చర్చ పెడుతూ కాంగ్రెస్ శ్రేణులను నిలదీయాలని రైతులు టీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, కో ఆర్డినేటర్లు ఆకుల కుమార్, పోలేపల్లి రంజిత్ రెడ్డి, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, సర్పంచ్ ఎదునూరి రవీందర్, రుప్లా నాయక్, రైతు కో ఆర్డినేటర్ జనగాం యాదగిరి, ఎంపిటిసి కంకటి రవీందర్, మండల అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, రంగు రమేష్, ఎంసి డైరెక్టర్ రంగు హరీష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ అండ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానియేల్ రాజు అన్నారు. చిల్పూర్ మండలం శ్రీపతి పల్లి గ్రామంలో పోలబోయిన సిద్ధమ్మ ఇటీవల మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబడుగు బల హీనర్గాలకు కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని వివరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలిచే పార్టీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు గాజుల రజిని, మహిళ అధ్యక్షులు శోభ శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు సుప్రియ, గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మాజీ మహేష్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు నీల కరుణాకర్, రాజవరం గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల ఎల్లయ్య, సీనియర్ నాయకులు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

డీటీడబ్ల్యూఓ పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్




జిల్లా గిరిజన సంక్షేమ అధికారి(డీటీడబ్ల్యూఓ) ప్రేమలతపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో పలు సంక్షేమ వసతి గృహాల్లో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా బృందం సందర్శించారు. ఈ మేరకు సంక్షేమ వసతి గృహాల్లో పేరుకు పోయిన సమస్యలు పరిష్కారం చూపాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బుధవారం విద్యార్థులతో కలిసిడివిజన్ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఏఓకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం మాట్లాడుతూ జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువైన క్రమంలో సంక్షేమ వసతి గృహాల్లో అనేక సమస్యలతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేక, సరైన మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కార్పొరేట్ స్థాయిలో ఉం చామని చెబుతుంటే, జిల్లాలో వసతి గృహాలు మాత్రం అపరిశుభ్రతకు నెలవుగా మారాయన్నారు. ప్రతీ వసతి గృహానికి రాత్రి వాచ్ మెన్లను ఏర్పాటు చేయాలని, ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులంతా ఏకమై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లవకుమార్, యాకన్న మండల నాయకులు వికాస్, వెంకన్న, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమాయానుగుణంగా బస్సులు నడపాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులకు సమయానుగుణంగా బస్సులు నడపాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిపో సూపరింటెండెంట్ తిరుమల్ రావుకి బుధవారం వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తొర్రూర్‌డిపో పరిధిలోని చాలాగ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు.తొర్రూర్ డివిజన్ పరిధిలోని దాట్ల, కర్కల, చిట్యాల, పోచారం, బొమ్మకల్ అరిపిరాల, చిన్నవంగర, రంగపురం, పోచంపల్లి, చికటా యిపాలేం, అన్నారం, ఊకల్ బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించకుండా డిపో అధి కారులు కాలయాపన చేస్తున్నారన్నారు. చాలా గ్రామాలకు బస్సులు వెలుతున్నా విద్యార్థుల సమయానుగుణంగా నడవడం లేదన్నారు.బస్సు సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులు సైకిల్ పైన వస్తూ, తరచూ ప్రమాదాలకుగురవుతున్నారన్నారు.మారుమూల ప్రాంతాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపో వడం వలన చుదవు అందని ద్రాక్షగా ఉంటుంది అన్నారు.తక్షణమే అధికారులు స్పదించి,మారుమూల ప్రాంతాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని లేని యెడల డిపో ముట్టడిస్తాం అని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు అజిత్, అమీర్ నాయకులు మహేష్, ప్రవీణ్, ప్రకాశ్, వినయ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-రఘునాథపల్లి



రఘునాథపల్లి మండలం రామరాయిని బంగ్లా చెందిన సాధం నవీన్ (22) మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు బుధవారం సర్పంచ్ బీఆర్ఎస్ మండల నాయకులు బొక్క యాదగిరి యాదవ్ 5000 రూపాయలు తక్షణ సాయం కింద అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఉప సర్పంచ్ మమత సుధీర్, గ్రామ పెద్దలు మారబోయిన కనకరాజు, బక్క కొమురయ్య, మెరుగు కరుణాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు సాధం కుమారస్వామి, గ్రామ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జెడ్పిటిసి ఇల్లందున బేబీ శ్రీనివాస్, ఎస్సై బి.శంకర్ నాయక్

నవతెలంగాణ-జఫర్‌గడ్

వర్షాలు పడుతున్నందున్న మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి జడ్పిటిసి ఇల్లెందుల బేబీ శ్రీనివాస్, ఎస్సై బి. శంకర్ నాయక్ బుధవారం మండల కేంద్రంలో ప్రకటన విడుదల చేసి భారీగా కూరుస్తున్న వర్షాలకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు అని పిలుపు నిచ్చారు. రైతులు, ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలి.రైతన్నలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్,విద్యుత్ వైర్లు ముట్టుకో వద్దని, వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా ఆట ఆడడానికి బయటకు వెళుంటారు, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని, చెరువులలో చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలని, రోడ్ పై, లోతట్టు వాటర్ ఉన్న దాటే క్రమంలో ఒక్కసారి ఒక కర్రతో లోతు చూసిన తర్వాతే వాహన దారులు వెళ్లాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి. మండల వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెరువుల వద్ద నీటి నిలువలను పరిశీలించాలని, చెరువులకు గండ్లు పడకుండా అప్రమత్తతో చర్యలు చేపట్టాలని అధికారులు పర్యవేక్షించాలని కోరుకుంటూ. అత్యవసరం టోల్ ఫ్రీ నెంబర్ కంట్రోల్ రూమ్ నెంబర్ (6303928718) సంప్రదించాలన్నారు.

కడియంను కలిసిన వెంకటాద్రి పేట గ్రామస్థులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం వెంకటాద్రి పేట గ్రామస్థులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో యాదవ కమిటి శ్రీ మల్లిఖార్జున సేవా సహకార సంఘం పేరిట 75మంది సభ్యులతో కొనసాగిస్తున్నామని, గ్రామంలో యాదవ కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు ఎమ్మెల్సీ నిధులనుంచి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్నకూస కుమార్, రవికుమార్, లింగమూర్తి, నోముల అంజయ్య, బిక్షపతి, రాజయ్య, నాగేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ వెనుకబడి పోవడానికి కారకుడు ఎమ్మెల్యేనే

కాంగ్రెస్ జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గం వెనుక పడిపోవడానికి ముఖ్యకారకుడు ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అని జిల్లా కాంగ్రెస్ నాయకులు మెరుగు సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో ఆయన నివాసంలో మాట్లాడుతూ గత 40 సంవత్సరాల డోర్నకల్ నియోజకవర్గ చరిత్రలో డోర్నకల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్నాయక్ ఏ మాత్రం అభివృద్ధి చేయలేకపోయారు. డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో మోడల్ కూరగాయల మార్కెట్‌ను త్వరగా నిర్మించాలని, ఇప్పుడేమో డోర్నకల్ మున్సిపాలిటీ ఊరు అవతల మోడల్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పడం సరికాదు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రులు,అధికార ప్రజా ప్రతినిధులు కళ్ళు తెరవాలి. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ బాధ పడుతున్న కూరగాయ మార్కెట్ చిరు వ్యాపారుల ఇబ్బందులను తొలగించాలి. కాంగ్రెస్ పార్టీపై మీద తప్పుడు ఆరోపణ లు చేయడం సరికాదు.అలాగే మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో చిరు వ్యాపారుల దగ్గర నుంచి వసూలు చేస్తున్న డబ్బులు అక్రమ వసుళ్లను ఆపాలి. ఆ అక్రమా వసులు డబ్బులు ఎవరి జేబులోకి పోతుందో దీనికి సమాధానం ఎమ్మెల్యే చెప్పాలని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేయండని అన్నారు. డోర్నకల్ మున్సిపాలిటి కేంద్రంలో మార్కెట్ యార్డ్‌ను త్వరగా నిర్మించాలని, మండలకేంద్రంలో జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆస్పటల్ లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈసారి డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కూలీలకు వర్షం కవర్లు అందజేసిన భాస్కర్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

గత రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి వ్యవసాయ వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలకు బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బానోతు భాస్కర్ నాయక్ బుధవారం అందజేశారు.వర్షంలో తడుస్తూ వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలకు తన సొంత ఖర్చులతో 20 మంది రైతు కూలీలందరికీ తేజావత్ రామ్ సింగ్ తండ గ్రామపంచాయతీ పరిధిలో సోమ్లా తండలో కూలీలకు అందజేశారు.

గ్రామాభివృద్ధి ఎమ్మెల్యే శంకర్ నాయక్‌తోనే సాధ్యం

సర్పంచ్ చింతకుంట్ల యాకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామాన్ని బంగారు కొత్తపెల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి మహబూబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌తోనే సాధ్యమైందని ఆ గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకన్న టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొల్లు మురళి అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మంగళ వారం కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామాన్ని ఎన్ని ఏళ్ల చరిత్రలో గత పాలకులు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని శంకర్ నాయక్ ఎమ్మెల్యే అయినంకనే ఈ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే శంకర్ నాయక దక్కిందన్నారు. మత్తడి పైనుండి అవతల గల వ్యవసాయ భూములకు వెళ్లలంటే వర్షాకాలంలో రైతులు చాలా ఇబ్బంది పడేది అలాంటి ది మత్తడి పై కాజ్ వే, బిటి రోడ్డు 2 కోట్ల 20 లక్షలతో వేయడం జరిగింది గ్రామ పంచాయతీ భవనం 25 లక్షలు స్మశాన వాటిక 12 లక్షలు వివిధ బజారులలో 70 లక్షలతో వంద శాతం సిసి రోడ్లు, 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 8 మందికి దళిత బంధు 80 లక్షల రూపాయలు 5గురు దళితులకు మూడెకరాల భూమి సుమారు 3 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే సహకారంతోనే అందించామన్నారు. మళ్లీ మాకు ఎమ్మెల్యేగా శంకరన్న కావాలి మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కొత్త అభ్యర్థి వద్దు శంకరన్న ముద్దు అని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామ ప్రజల పక్షాన తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిర్ర యకాంతం గౌడ్, వార్డు సభ్యులు కారం ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యులు సింగరపు యకయ్య, నాయకులు నోముల వెంకన్న, ఎండీ మోహిన్ పాషా,అశోద బుచ్చిరాములు, చింతకుంట్ల యకాయ్య, షేక్ అజీమ్ పాషా, రాపాక ప్రవీణ్, వెములకొండ ఉమేష్, జెల్ల పరుశారాములు తదితరులు పాల్గొన్నారు.

జనగామ పోలీస్ స్టేషన్‌కు ఎమ్మెల్యే కూతురు

నవతెలంగాణ-జనగామ

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూతురు తుల్జా భవాని బుధవారం జనగామ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమెతో పాటు ఆమె భర్త రాహుల్ రెడ్డి, ఆమె బంధువు శివరామకృష్ణ కూడా ఉన్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు, ఎమ్మెల్యే వ్యక్తిగత విధులకు తుల్జా భవాని, ఆమె అనుచరులు ఆటంకం కలిగిస్తున్నారని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇటీవల హైకోర్టులో తన కూతురుతో పాటు మరి కొందరిపై కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేయాల్సిందిగా హైకోర్టు నేరుగా జనగామ పోలీసులను ఆదేశించింది. ఇందులో భాగంగా తుల్జా భవాని అనుచరుడుగా భావిస్తున్న శివరామకృష్ణను విచారణ నిమిత్తం రావాలని జనగామ పోలీసులు పోలీసు అధికారులు కోరారు. దీంతో సదరు వ్యక్తి శివరామకృష్ణ పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. శివరామకృష్ణతో పాటు ఎమ్మెల్యే కూతురు తుల్జా భవాని, ఆమె భర్త రాహుల్ రెడ్డిలు నేరుగా మొదట జనగామ డీసీపీ కార్యాలయానికి వెళ్లారు. రామకృష్ణను రావాల్సిందిగా కోరితే, తుల్జా భవాని, తాము ఏమి పిలవలేదని డీసీపీ సీతారాం చెప్పడంతో అక్కడినుండి జనగామ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సీఐ శ్రీనివాస్ యాదవ్‌ను కలిశారు. అయితే, రామకృష్ణను మాత్రమే విచారణ కోసం రావాల్సిందిగా చెప్పామని, ఇందులో ఎమ్మెల్యే సహ ఎవరి ప్రోద్బలం లేదని డీసీపీ సీతారాం ఈ సందర్భంగా చెప్పారు. తుల్జా భవాని ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారా ? అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు బదులుగా కేసువిచారణలో ఉందని డీసీపీ సమాధానం ఇచ్చారు. తమ పై కేసులు వేసి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తనను, తన అనుచరులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తుల్జా భవాని ఈ సందర్భంగా వాపోయారు.

టీపీసీసీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ

నవతెలంగాణ-జనగామ

ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేత డాక్టర్ బొల్లెపల్లి కష్ణకు అరుదైన గౌరవందక్కింది. టీపీసీసీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బొల్లెపల్లి కష్ణను నియమిస్తూ టిపిసిసి ఆదేశాలు జారీ చేసింది. డాక్టర్ కృష్ణ అంకితభావంతో పనిచేసినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపల్లి కృష్ణ మాట్లాడుతూతనను గుర్తించి అవకాశం ఇచ్చిన పెద్దలు మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి, డాక్టర్ విశ్వతేజేశ్వర రావులకు కృతజ్ఞతలు తెలిపారు.తాను మరింత ఉత్సాహంతో పార్టీని బలపరిచే ప్రక్రియ చేపడతానని అన్నారు.

నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ-నెల్లికుదురు

నేడు నిర్వహిస్తున్న నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ అన్వేష్ కుమార్ ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక వైద్యశాలలో డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నూలి పురుగులపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు నిర్వహించబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు అంగన్వాడీ టీచర్లకు ఏఎన్ఎంలకు ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలలోపు ఉన్నబాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. 19 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఆయా పాఠశాలలో లేదా స్థానిక వైద్యశాలలో నట్టల నివారణ మాత్రలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శాంతమ్మ, పిహెచ్ఎన్ ఎస్. మెరీనా, హెచ్ఈ ఓ.వెంకటేశ్వర్లు, స్టాఫ్‌నర్స్ పద్మావతి, ఫార్మాసిస్టు డి.పద్మరాణి పాల్గొన్నారు.

గీతా కార్మికున్ని కాపాడిన తోటి కార్మికులు

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారీ గీతా కార్మికుడు చెట్టు మధ్యలో తలకిందులుగా ఉండడాన్ని గమనించిన తోటి గీతా కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసంతో గీతా కార్మికుడిని కాపాడిన సంఘటన బుధవారం మండలంలోని చెన్నూరు లో చోటు చేసుకుంది. గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మూల మహేష్ గౌడ్, చెన్నూరు గీత సొసైటీ అధ్యక్షులు కారుపోతుల వేణు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి తాటి చెట్టుకు గీత పెట్టుకుంటే చెట్టు ఎండిపోతాయని ఉద్దేశంతో వృత్తిరీత్యా చెన్నూరు గ్రామానికి చెందిన గీతా కార్మికుడు నారగోని పరుశరాములు తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్లాడని తెలిపారు. చెట్టు ఎక్కి దిగుచుండగా మోకు జారడంతో తలకిందులై తల కాళ్లు ఒకే చోటికి వచ్చాయని తెలిపారు. ప్రాణ ప్రాయస్థితిలో ఉన్న గీతా కార్మికుని కాపాడుకునేందుకు తోటి గీతా కార్మికులు బెల్లంకొండ శ్రీశైలం, నారగోని (గంగులు) పరుశరాములు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సహసం చేసి తలకిందులైన గీతా కార్మికున్ని ఇద్దరూ గీతా కార్మికులు చెట్టు పైకి ఎక్కి కాపాడారు. తలకిందులుగా ఉన్న గీతా కార్మికునికి ధైర్యం చెప్పి మోకు సహాయంతో నెమ్మదిగా చెట్టు పైనుండి కిందికి దించారు. చెట్టుపైనే తలకిందులైన గీతా కార్మికుడు పరుశరాములు గీతా కార్మికుల సహాయంతో ప్రాణాలతో బయటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసం చేసిన గీత కార్మికులను బాధిత గీతా కార్మికుడు కృతజ్ఞతలు తెలిపారు. తోటి గీతా కార్మికున్ని కాపాడేందుకు సాహసం చేసిన శ్రీశైలం,(గంగులు) పరుశరాములులను కల్లుగీత కార్మిక సంఘంతో పాటు సొసైటీ నాయకులు అభినందించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ధైర్యసహసాలతో గీతా కార్మికున్ని కాపాడిన గీతా కార్మికులను గ్రామస్తులు, గీత కార్మికులు అభినందించారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం : బొల్లపల్లి కృష్ణ

నవతెలంగాణ-రఘునాథపల్లి

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధ్యమని, కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ వైభవం వచ్చిందని పల్లె పల్లెల్లో ప్రజలు బ్రహ్మరథం పాడుతున్నారని టీపీసీసీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోల్లపల్లి కృష్ణ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అలాగే తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ వీధి విధానాలు వచ్చి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో చేరుతున్నారని వివరించారు. అందరు కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేందుకు ఐకమత్యంతో పని చేయడం జరుగుతుందని వివరించారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల అమెరికాపర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును బుధవారం వారి నివాసంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగుకుమార్, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్‌లు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపీటీసీ మాడుగుల రాజు,బూర శ్యామ్, రంగుజనార్ధన్, తౌటిదేవేందర్, పేర్వారం రతన్, జంగిలి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీత భవానికి సన్మానం

నవతెలంగాణ-సంగెం

రక్తదానశిబిరం, వివిధ సామాజిక రంగాల్లో సేవా కార్యక్రమాలు చేసినందుకు కుంటపల్లి గ్రామానికి చెందిన మేదరి భవానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవ సందర్భంగా దళితరత్న అవార్డు రావడం జరిగింది.ఆమెను మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు,ఎంపీటీసీ మల్లయ్య, మాజీ సర్పంచ్ రాయపురం మల్లికాంబ, వార్డు సభ్యులు కోడూరి సుజాత,బెజ్జాల రేణుక,మునుకుంట్ల పద్మ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బొజ్జ సురేశ్, విఓఏ మేడి విజయ, రాజమణి, అనూష, లలిత, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి



నవతెలంగాణ-సంగెం

యువత సోషల్ మీడియాలో ద్వారా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ఈ ఐదునెలలు కష్టపడి పనిచేసి చల్లా ధర్మారెడ్డికి హ్యాట్రిక్ సాధించడంలో కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్య క్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన యూత్ ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,రైతు బంధు అధ్యక్షుడు కందగట్ల నరహరి, జిల్లా జాగతి అధ్యక్షుడు యార బాలకష్ణ హాజరై మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని రాబోయే ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పోడేటి ప్రశాంత్, బొమ్మాల శంకర్, మునుకుంట్ల చంద్రశేఖర్, కక్కెర్ల శరత్,చింతిరెడ్డి భరత్ రెడ్డి, కాల్వ అశోక్, చిర్ర సాంబరాజు, చిర్ర రాజుకుమార్, బండెల రమేష్ బాబు, సుభాష్, రాజేష్, గోవర్ధన్, పులి రాజశేఖర్, సునీల్, సాయి, రమేష్, రాజేష్, రవి, పోశాల ప్రవీణ్, చిర్ర రాజు, ప్రమోద్, శశి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాల వేళ.. అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలో ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమతంగా ఉండాలని తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్సై దేసిని విజయ్ కుమార్ ప్రజలకు బుధవారం సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవ్వరూ విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడ టం, ఒరగటం, చెట్లకింద నిలబడటం వంటివి చేయకూడదని తెలిపారు. వర్షకాలంలో పశువులకాపరులు జాగ్రత్తలు పాటించాలని తెలుపుతూ పిడుగు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. వర్షంతో రహదారులపై ద్విచక్ర వాహనదారులతోపాటు ఇతర వాహనాలు వేగంగా వెళ్ళకూడదని వర్షం వరదతో వంతెనలు, కాలువలలో నీరు చేరి ప్రమాద అంచుల్లో ఉంటాయని అన్నారు. ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడ దని తెలిపారు. గ్రామాల్లో చెరువులు, కుంట కట్టలకు గండి పడే ప్రమాదం ఉన్నట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్‌శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు.

బీఎల్ఓలకు శిక్షణ

నవతెలంగాణ-వేలేరు

ఎలక్షన్ నిర్వాహణ సన్నాహక కార్యక్రమంలో భాగంగా వేలేరు తహశీల్దార్ దేవులపల్లి సమ్మయ్య అధ్యక్షతన మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ వేలేరు పాఠశాలలో మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనర్ వెన్నం రవీందర్ రెడ్డి బీఎల్‌వోలకు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐలు సమ్మయ్య, రెహ్మాన్, రెవెన్యూ సిబ్బంది, మండలంలోని గ్రామాల బిఎల్వోస్ పాల్గొన్నారు.

దామెర : మండలంలోని రైతు వేదికలో బూతు స్థాయి అధికారులకు ఓటర్ల నమోదుపై శిక్షణా తరగతులను నిర్వహించారు. కొత్త ఓటర్లను నమోదు చేయడం ఓటరు జాబితాలో సవరణలు చేయడం. బిఎల్ఓ యాప్ ఎలా ఉపయోగించాలో మొదలైన వాటిపై అవగాహన కల్పించారు .అక్టోబర్ 1- 2023 నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ బిఎల్ఓ వద్ద గాని ఆన్లైన్ ద్వారా గాని ఫారం-6 పూరించి ఇవ్వాలని ఓటరు జాబితాలో సవరణ కోసం ఫారం 8 పూరించి బిఎల్ఓలకు అందజేయాలని కోరారు.

వర్షానికి కూలిన గుడిసె గోడలు...

డబుల్ బెడ్‌రూమ్ మంజూరు చేయాలని నిరుపేద వేడుకలు



నవతెలంగాణ-ఆత్మకూర్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరుకుళ్ల గ్రామంలో దళిత కాలనికి చెందిన సిరిమిళ్ళ విజయ్ కుమార్ ఇల్లు రెండు పక్కల గోడలు కూలడంతో ఇల్లు పూర్తిగా కూలిపోతుందని అధికారులు వెంటనేస్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూర అయేలా చూడాలని బాధితుడు సిరిమిళ్ళ విజయ్ కోరాడు. ప్రమాద అంచున ఉన్నటువంటి కుటుంబ సభ్యులను వీఆర్ఏ వంగేటి సత్యం ఆ ఇంటిలో నుండి సురక్షిత ప్రాంతమైన ఎస్సీ కమిటీ హాల్ కు తరలించారు. సురక్షిత ప్రాంతానికి తీసుకువెళ్లిన వీఆర్ఏ ను రెవెన్యూ అధికారులు అభినందించారు.

బీఎస్‌పీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సోమలక్ష్మి



నవతెలంగాణ-మట్టెవాడ

బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా సోమలక్ష్మిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సోమవారం ప్రకటించారు. మహిళా నాయకురాలు సోమలక్ష్మి తన పని విధానంలో ప్రజల్లోకి తెచ్చుకో పోతూ పార్టీకి పేరు తీసు కొస్తున్న సేవను గుర్తించి ఆమెకు పదవి ఇచ్చినట్లుగా తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సోమలక్ష్మి మాట్లాడుతూ పార్టీ ఏ పదవి ఇచ్చినా పార్టీ కోసం క్రియ శీలకంగా పని చేస్తానని అన్న ఆమె తన పనిని గుర్తించి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పదవిని కట్టబెట్టిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ,కి తాను చేసే పని చేరేలా చొరవ తీసుకున్న రాష్ట్ర కార్యదర్శి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అనిత రెడ్డి రాష్ట్ర మహిళా నాయకురాలు నర్రా నిర్మల, ఉత్తర తెలంగాణ మహిళా ఇన్చార్జి అకినేపల్లి శిరీష లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

ఫీల్డ్ ఏమిషన్ స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు సరికొత్తగా ఫీల్డ్ ఎమిషన్ స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ను బుధవారం నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిట్ వరంగల్ నందు ఫీల్డ్ ఎమిషన్ స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ఎఫ్ఈఎస్ఈఎం సదుపాయంతో శాస్త్రీయ అన్వేషణను ప్రోత్సహి స్తుందన్నారు. ఇన్‌స్టిట్యూట్‌లోని వివిధ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాలలో ఆవిష్కరణలు పరిశోధనలను ప్రోత్సహిస్తుంది. ఈ పరికరం అత్యాధునిక పరిశో ధనలు నిర్వహించడానికి, డొమైన్‌లలో జ్ఞానాన్ని పెంపొందించడానికి అధ్యాప కులు, రీసెర్చ్ స్కాలర్స్‌కి సహాయ పడుతుందన్నారు. జోలె కంపెనీ తయారు చేసిన ఎక్విప్‌మెంట్ విలువ రూ.2.5 కోట్లు భారత ప్రభుత్వం సైన్స్ టెక్నాలజీ విభాగం సైన్స్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోరకు నిధులు సమకూర్చారు. జపాన్ జేఈఓఎల్ లిమిటెడ్ టోమోయో ఎండో, ప్రతినిధులు ఇంజనీరింగ్, సైన్స్ టెక్నాలజీ రంగాలలో ఈ సదుపాయం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వీ.టి సోమశేఖర్, ప్రొఫెసర్ వెంకటప్పారావు,ప్రొఫెసర్,దినకర్ ప్రొఫెసర్ అబ్దుల్ అజీమ్, ప్రొఫెసర్ శ్యామ్‌ప్రసాద్, ప్రొఫెసర్ హరనాథ్, ప్రొఫెసర్ సౌరభ్ రాయ్, విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలంలోని మూడుతండాలో విషాదం చోటుచేసుకుంది. భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్యకు పాల్పడింది. మూడు తండా శివారు మంగళి తండాకు చెందిన భూక్య రాజేశ్వరి (20)కి మూడు తండాకు చెందిన రమేష్‌తో గత ఏడాది వివాహం జరిగింది. భర్త అదనపు కట్నం కోసం నిత్యం వేధిస్తుండడంతో జీవితంపై విరక్తిచెందిన రాజేశ్వరి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతు రాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

23న ఓపీఎస్ సదస్సును విజయవంతం చేయాలి

ఐసీఈయూ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

పాత పెన్షన్ స్కీం సాధనకై డిమాండ్ తలపెట్టిన సదస్సు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈనెల 23న నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ ఎం.ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయ సమ్మతమైన ఈ డిమాండ్ సాధనకై దేశంలోని అన్నిరాష్ట్రాల ఉద్యోగ సంఘాలు సంయుక్తంగా జాయింట్ ఫోరం ఫర్ రెస్టొరేన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్స్ స్కీంగా ఏర్పడ్డాయని కామ్రేడ్ ఎం.ప్రభాకర్ తెలిపారు. రైల్వే ఉద్యోగులు, బ్యాంకింగ్ ఉద్యోగులు, ఎల్ఐసి, ఇతర బీమా రంగం బిఎస్ఎన్ఎల్ అలాగే తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఇతర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సంయుక్తంగా కలిసి ఏర్పాటు చేసుకున్న ఈ కమిటీ లక్ష్యమైన ఓల్డ్ పెన్షన్ స్కీమ్ను ఉద్యమాలు మరియు పోరాటాల ద్వారానే సాధించుకోగలమన్నారు. ఎన్ పిఎస్ నుండి ఓపిఎస్‌కు సానుకూలంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం మూలంగా ఆ రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రము బెదిరింపు ధోరణిని అవలంబిస్తుంది అన్నారు ఎన్నో సంవత్సరాలు తమ అమూల్యమైన సేవలందించిన ఉద్యోగులకు భరోసాను కల్పించే విధంగా ప్రభుత్వము చొరవ తీసుకోకపోవడము శోచనీయమని పేర్కొన్నారు. ఓపిఎస్ అమలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉదాసీన వైఖరిని అవలంబించడం మూలంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లాలలోని ఉద్యోగులందరూ సంఘటితమై ఈ సదస్సులో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీంను అమలు చేసేలా ఒత్తిడిని తీవ్రతరం చేయాలని , దీనికోసం పెద్ద ఎత్తున సభకు ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కామ్రేడ్ ఎం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షురాలు కామ్రేడ్ వి కళ్యాణి, ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఎండి సాదత్ అలీ, సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ కే నాగభూషణం, కామ్రేడ్ ఏ చంద్రశేఖర్, కోశాధికారి రేష్మ, జాయింట్ సెక్రటరీ (వరంగల్) కామ్రేడ్ బి.శ్రీహరి, బేస్ యూనిట్ కార్యదర్శి కామ్రేడ్ శ్రీమికర్ రెడ్డి అధ్యక్షురాలు సంధ్య పాల్గొన్నారు.

నేడు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా సమన్వయ కమిటీలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1-19 ఏళ్ల పిల్లలకు డీ వార్మింగ్ మాత్రలను (అల్బెండజోల్) ఇవ్వడం జరుగుతుందని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్.బి. సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో నులి పురుగుల నివారణకు సంబంధించిన పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ప్రదర్శించే బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలను జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్‌మోహన్ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతా లక్ష్మి, డిస్ట్రిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, ఎన్‌సిడి అధికారి డాక్టర్ ఉమా శ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో ప్రసాద్, డిపిఓ శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

చదువు మధ్యలో ఆపివేసి, పదో తరగతి పూర్తి చేయలేక పోయినవారికి నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తెలంగాణ ఓపెన్ స్కూల్ సెంటర్లో అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు కోఆర్డినేటర్ రంగారావు అసిస్టెంట్ కోఆర్డినేటర్ నర్సయ్య ,శ్రీదేవిలు తెలిపారు. రెగ్యులర్గా వెళ్లి చదువుకోలేని వారు ఓపెన్ స్కూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కోఆర్డినేటర్ రంగారావు మాట్లాడుతూ ఆదివారం, సెలవు దినాల్లో మాత్రమే ఓపెన్ స్కూల్కు సంబంధించిన క్లాసులు ఉంటాయని, ఏడాదిలో 30 రోజుల పాటు క్లాసులకు హాజరైతే చాలన్నారు. పదో తరగతి పూర్తికాగానే మరో రెండేండ్ల వ్యవధిలోనే ఇంటర్మీ డియట్ చదువుకోవచ్చని, ఆ తర్వాత ఈ సర్టిఫికెట్లతో ఉన్నత విద్యను సైతం అభ్యసించవచ్చన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రవేశాలకు 2023- 24 విద్యాసంవత్సరానికి పదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆగస్టు 10 వరకు గడువుందన్నారు. ఆలస్య రుసుంతో ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 8179395031, 9948088531, 9347932838లో సంప్ర దించాలన్నారు.

టీఎస్ఆర్ఎస్ గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చింత రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు. 6, 7, 8 తరగతిలో కాళీ ఉన్న సీట్లకు ఈనెల 22 లోపు దరఖాస్తు చేసుకొని 23న జరిగే ప్రవేశ పరీక్షకు అర్హులైన విద్యార్థులు హాజరుకావాలని కోరారు. 23న ప్రవేశ పరీక్షా అనంతరం విద్యార్థులకు స్కూల్లో ప్రవేశం కల్పించనున్నట్లు చెప్పారు. ఆరు ఏడు తరగతుల్లో రెండు చొప్పున, ఎనిమిది తరగతిలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆరుగురు బాధితులకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేతుల మీదుగా రూ.35వేల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, పోతరాజు ప్రభాకర్, ఆరెపల్లి శ్రావణ్ కుమార్, ఇమ్మడి రాజేందర్, పెద్దమ్మ శ్రీనివాస్, మహెందర్, ఆరెపల్లి రవీందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలోభాగస్వాములు కావాలి

కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్య అన్నారు. కేయూ ఇన్‌స్పెక్టర్‌గా ముసుగు అబ్బయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత అన్నారు. పోలీసులు విధుల పట్ల బాధ్యతతో పనిచేస్తూనే ప్రజల సంరక్షణ కోసం పాటుపడతారని చెప్పారు. సమాజంలో నేరాలను నియంత్రించడంలో పోలీసు శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందన్నారు. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు స్టేషన్ పరిధిలో భూకబ్జాలు, దొంగతనాల వంటి నేరాలను నియంత్రించడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట కేయూ ఎస్సైలు రాజుకుమార్, సతీష్, విజయ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు : ఆరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజంలో ఎంత గొప్పగా బతికినా ఆరోగ్యాన్ని మించిన సంప ద మరొకటి లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 1వ డివిజన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న కాలానికనుగుణంగా మానవుడు ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలంటే ఆహారపు అలవాట్లు, వ్యాయామం తప్పనిసరి అన్నారు. మానవుడు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ప్రణాళికాబద్ధమైన జీవనవిధానాన్ని కొనసాగించాలన్నారు. రోగాలు వచ్చినప్పుడు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కేదాసి రాకేష్, బీఆర్ఎస్ నాయకులు పోతరాజు చిన్న స్వామి, బోడ యుగందర్, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, సరెడ్ల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సాధికారతను సాధించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం

మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకొని సాధికారతను సాధించాలని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు.బుధవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కష్ణవేణి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ అధ్యక్షురాలు రాజమణి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీపీ మాట్లాడుతూ మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని వినియోగించుకొని చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని మహిళలకు సూచించారు.అనంతరం ఆర్థిక లావాదేవీలను వివరించారు.సంఘం ద్వారా రూ16లక్షల 91,000, బ్యాంకు లింకేజీ ద్వారా రూ.1.50 కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.1.22 కోట్ల రుణాలు పొందారని, ఈ సంవత్సరము లక్ష 96 వేల 835 లాభం వచ్చిందని ఆడిట్ వార్షిక నివేదిక చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, మాజీ గ్రామ సర్పంచ్ రాయపురం మల్లికాంబ,వార్డు సభ్యులు కోడూరి సుజాత, బెజ్జాల రేణుక, మునుకుంట్ల పద్మ, సీసీ బొజ్జ సురేశ్, సెర్ప్ విఓఏ మేడి విజయ, కార్యదర్శి మేఘన, కోశాధికారి లలిత, ఉపాధ్యక్షురాలు అనూష, సహాయ కార్యదర్శి సంతోష, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్‌లో మైన్ డైమండ్ షో



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచంలో అతిపెద్ద జ్యువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇప్పుడు మన హనుమకొండ నక్కలగుట్ట షోరూంలో మైండ్ డైమండ్స్ షోను ప్రారంభించింది. మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్ అతివేగంగా పెరుగుతున్న నమ్మకమైన జువెల్లరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ కి సంబంధించిన మూల మైన సంస్థ. ఈ సంస్థ తమ హనుమకొండ నక్కలగుట్ట షోరూమ్ లో ప్రత్యేక వజభరణాల ప్రదర్శన ప్రారంభించారు. ఈ డైమండ్ షోను ముఖ్య అతిథులుగా వినియోగదారుల శ్రేయోభి లాషులు మల బార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.

ఈ డైమండ్ షోలో రోజు ధరించే నగలు వివాహ ఆభరణాలు లైట్ వెయిట్ ఆభరణాలు పురుషల ఆభరణాలు ప్లాటినం ఆభరణాలు సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకునే విధంగా కేవలం మలబార్ గోల్డ్ డైమండ్ హనుమకొండ షోరూమ్‌లో ఈ నెల 19 నుండి 24 వరకు డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం అజీశ్ అహమెద్ తెలియజేశారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నీ భద్రతలో భాగంగా తమ వినియోగదారులకు పది న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల,బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ పాత బంగారు ఆభరణాలను తిరిగి విగ్రహించేటప్పుడు బంగారానికి 100శాతం విలువ బంగారం మార్పిడి పై శూన్యం తగ్గింపు నురు శాతం బిఐఎస్ హాల్ మార్కుతో ధవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం. మలబార్ గోల్డ్ డైమండ్స్ అతివేగంగా పెరుగుతున్న నమ్మకమైన జువెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ కు సంబంధించిన మూలమైన సంస్థ ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామాజిక సంస్థ గత బాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత,విద్య, నీరు పేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారత ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమ వంతు సహాయం అందిస్తుంది.

మలాబార్ గోల్డ్ డైమండ్స్ అభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకతను ఏర్పరచుకుంటూ ఇండియా, సింగాపూర్, యూఎస్ఏ, 320కి పైగా షో రూమ్ లతో విస్తరించుకుని ముందు సాగుతుందని స్టోర్ హెడ్ అజీశ్ అహమెద్ తెలియజేశారు.

విద్యారంగ సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి,తాళ్ల నాగరాజు అన్నారు. బుధవారం హనుమకొండ రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగావారు హాజరై మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలు బలహీనపడడానికి విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమేనని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు , రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా విద్య రంగాన్ని మేధో కేంద్రాలైన యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు . తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేదంటే రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఓటమి తప్పదనిఈ సందర్భంగా వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిశ్రీన్ సుల్తానా ,మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మూల వేణు , జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జిల్లా కమిటీ సభ్యులు అతిరం ఈశ్వర్, ప్రదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆరూరిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం



నవతెలంగాణ-పర్వతగిరి

రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్ళీ అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని పర్వతగిరి మండల సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరూరి రమేష్‌ను మండలంలోని 33 గ్రామాల సర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండుపర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రజల మన్ననలను పొందిన మిమ్మల్ని మళ్ళీ అత్యధిక మెజార్టీ తో గెలిపించి మంత్రి గా మా నియోజక వర్గానికి రావాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్న నాయక్,వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ ఏనుగల్ నాయకులు

ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను మండలంలోని ఏనుగల్‌కు చెందిన సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బుధవారం ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. మీ గెలుపు కోసం మేమున్నాం అంటూ నిరంతరం కృషి చేసి గెలిపించుకుంటామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొల మల్లయ్య, మండల రైతుబంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గుడా నరేందర్,ఏనుగల్ గ్రామ 12వ వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్, మాసాని భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు వాయిదా

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణా రాష్ట్రం లో భారి వర్షాలు వల్ల, రెడ్ అలెర్ట్ ప్రకటించిన నైపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం లో జూలై 20 వ తేదీనుంచి ప్రారంభం కానున్న పీహెచ్‌డీ కేటగిరి (రెండు) ప్రవేశాల ఇంటర్వ్యూ లు నిరవధికంగా వాయిదా వేసారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది తరువాత తేదీలను ప్రకటిస్తామని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన డీన్‌లు, విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంచాలకులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ఇతర అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థులు ఈ విషయాన్నీ గమనించాలని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అని ఆచార్య శ్రీనివాస రావు వెల్లడించారు.

ఉపాధ్యాయునికి గురుబ్రహ్మ పురస్కారం



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ గురుకుల విద్యాలయం (టిఆర్ఇఐఎస్) వేలేరు లో పీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రేగండ్ల భానుప్రకాష్ గురుబ్రాహ్మ పురస్కరానికి ఎంపిక అయ్యారు. సర్వేజనాః సుఖినోభవంతు, ప్రభుత్వ గుర్తింపు పొందిన సామాజిక, సేవా సంస్థ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో విశేష కషి చేసిన వారికి హైదరాబాద్ యందు సుందరయ్య కళా విజ్ఞాన కేంద్రంలో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. విద్యా విభాగంలో గురుబ్రహ్మ పురస్కారంకు ఎంపిక అయిన రేగండ్ల భానుప్రకాష్‌ను సంస్థ నిర్వాహకులు ఘనంగా సత్కరించి, అవార్డ్‌ను అందచేశారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.అజయ్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు కేఎస్ వీ.రాజగోపాల్, ఉపాధ్యాయ, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బీమా గ్రామంగా మైలారం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామాన్ని భారతీయ జీవిత బీమా సంస్థ బీమా గ్రామంగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ సంస్థ పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఏం. విశ్వనాథం రూ. 2 లక్షల మంజూరి పత్రాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ విశ్వనాథం మాట్లాడుతూ మైలారం గ్రామ ప్రజలు అత్యధికంగా ఎల్ఐసి పాలసీలు తీసుకోవడంతో గ్రామ అభివృద్ధి కోసం ఎల్ఐసి సంస్థ నుండి 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ.2లక్షల నిధులు గ్రామ అభివద్ధి కోసం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో వారంరోజులలోపు కమ్యూనిటీ హాల్, మూత్రశాల, సోలార్ లైట్, చేతిపంపు, పాఠశాల విద్యార్థులకు ఫర్నిచర్ వంటి పనులు పూర్తి చేస్తే గ్రామపంచాయతీ ఖాతాలో డబ్బులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏబీఎస్ అరుణ్ మిత్ర, ఉప సర్పంచ్ అర్జల సునీత సాంబరెడ్డి, ఎల్ఐసి ఏజెంట్లు దూదిపాల బుచ్చిరెడ్డి, ఐలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాద్ వాతావరణశాఖ సూచనల మేరకు రాష్ట్రములో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయని హెచ్చరికలు జారీ చేసిందని, పత్తిపాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకుండా చూడాలని స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో బయటికి రావాలని, చిన్న పిల్లలు, వద్దులు విద్యుత్ స్తంభాలు వద్దకు వెళ్ళవద్దని, తడిసిన చేతులతో కరెంటు స్తంభాలను, ఎర్త్ వైర్‌లను ముట్టుకోవద్దని సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.

విధుల్లో చేరిన ఎస్సైగా వీరభద్రరావు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి ఎస్సై గా వీరభద్రరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేసినట్లు చెప్పారు. 2014 బ్యాచ్ కు చెందిన వీరభద్రరావు గతంలో నర్మెట్ట, వేలేరు, చిట్యాల, శాయంపేట లో పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. కాగా స్థానిక పోలీస్ సిబ్బంది అతనికి పుష్పగుచ్ఛం అందించి ఎస్సైకి ఘన స్వాగతం పలికారు.

ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి తెలిపారు. ప్రధానంగా తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని ఇంట్లోఉన్న స్విచ్‌బోర్డులను తడిచేతులతో ముట్టుకోవద్దని తెలిపారు. బయటపెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టరాదని చెప్పారు. క్వార్టర్‌లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోకూడదని తెలిపారు.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా పేలి ఉన్నా సంబంధించిన అధికారి జేఎల్ఎం, లైన్‌మెన్ దృష్టికి తీసుకువెళ్లి ప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

నిధుల వినియోగంపై సమగ్ర దర్యాప్తు చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలములోని దండేపల్లి గ్రామంలో ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల ఖర్చుపైన సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దండేపల్లి గ్రామానికి ప్రభుత్వం నుండి మంజూరైన నిధులను పెద్ద మొత్తంలో నిధులు ఉపయోగించారు. కానీ అభివద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న విధంగా గ్రామం ఉంది. సైడ్ కాలువల, సిసి రోడ్ల నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేసి ప్రజాధనాన్ని వృథాగా ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఖర్చు చేసిన నిధుల పైన సమగ్ర దర్యాప్తు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నిర్మల మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరం రాజ్ కుమార్, కామెర లక్ష్మణ్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : సీఐ కిరణ్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఉమ్మడి మండలంలో రానున్న 48 గంటలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ కిరణ్ సూచించారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలను, గోడలను తాకకూడదని, చెట్ల కింద ఉండి ఫోన్స్ ఉపయోగించడం చేయవద్దన్నారు. రైతులు, బావులు బోర్ల వద్ద కరెంట్ పెట్టే ముందు తడిసిన స్టాటర్లను, ఫీజు బాక్స్‌లను చేతులతో ముట్టుకోకూడదని, వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిలువ ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్త పదాలన్నారు. వర్షాలకు కల్వర్టులు, చిన్నచిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనదారులు వాహనాలతో దాటడానికి సాహసం చేయకూడదని సీఐ సూచించారు.

నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

గురువారం 20 జూలై 2023

అంగన్‌వాడీ పాఠశాలలో బోనాల పండుగ



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలలో బుధవారం తెలంగాణ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తోట భాగ్యలక్ష్మి పిల్లలతో వేషధారణ చేయించి బోనాలను ఏర్పాటు చేసి పిల్లలతో నత్యాలు చేయించారు. అనంతరం బోనాల పండుగ ప్రత్యేకత గురించి పిల్లలకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సాంబయ్య, గోపాల్, అంగన్‌వాడీ ఆయా సరిత, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పదిమీటర్ల చేరువలో గోదావరి

అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

గత రెండు మూడు రోజుల నుండి మహారాష్ట్ర, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఇటు గోదావరి అటు ప్రాణహిత నదులు ఉధృతంగా రావడంతో కాళేశ్వరం వద్ద గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ 10 మీటర్లకు చేరువకు దగ్గరగా ఉంది. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వ సిఐ కిరణ్ కుమార్ గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువులను గోదావరి ప్రాంతంలోనికి రాకుండా చూడాలని కోరారు.11 మీటర్లకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

అన్నారం బ్యారేజీవైపు రాకపోకలు నిలిపివేత

నవతెలంగాణ-మహదేవపూర్

అన్నారం సంద్రపల్లి నాగపల్లి, పలుగుల, మద్దులపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయనది ఏమనగా అన్నారం బ్యారేజీ గేట్లు ఎత్తివేసే సమయం ఆసన్నమైనదని అధికారులు తెలియజేస్తున్నారు. బుధవారం నుండి గోదావరి వైపు పశువులుగాని మనుషులు గాని ఎవరైనా వెళ్లకూడదని తెలియజేయుచున్నారు. కావున ఇట్టి విషయాన్ని అందరూ గమనించగలరని మనవి చేయూచు అన్నారం బ్యారేజ్ పిఎస్ కంపెనీ వారు బుధవారం ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినారు. కాబట్టి పశువుల మేకల, గొర్రెల వాళ్ళు కాపర్లు గాని ఎవరు కూడా ఈరోజు సాయంత్రంగాని నైట్ గాని, అటువైపు వెళ్లకూడదని మనవి.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని రంగాపురం ప్రాథమిక, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పోలునేని రాజేశ్వర్‌రావు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి సమక్షంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల చదువు విషయంలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పిఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రఘు, సదానందం, శర్మ, మార్కండేయ, మాధవి, అనిత, పద్మ, ఫౌండేషన్ సభ్యులు సుధాకర్‌యాదవ్, శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి సహకరించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని కాలుష్యం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు చిన్న విన్నపం మెట్టుపల్లి టు వీరసాగర్ వెళ్లే రహదారి పక్కకు 33 కెవి పోలు పడడం వల్ల విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. మా సిబ్బంది అక్కడికి వెళ్లి వర్క్ చేస్తున్నారు. మా విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని విద్యుత్ ఏఈ కోరారు

నగరంలో వదలని వాన

ఇళ్లు కూలి పోయి వ్యక్తి మృతి

పలు చోట్ల కూలిన చెట్లు తొలగించిన డీఆర్ఎఫ్

అందుబాటులో డీఆర్ఎఫ్ టీమ్‌లు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి పైడిపల్లికి చెందిన విజయ్‌కుమార్ అనే వ్యక్తి గోడ కూలి మృతి చెందాడు. అదేవిధంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఓ చెట్టు కూలింది. కాకతీయ యూనివర్సిటీ క్రాస్ వద్ద చెట్టు కూలింది. డీఆర్ ఎఫ్ టీం అప్రమత్తతో చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చెట్లను తొలగించారు. ముంపు ప్రాంతంలో గురైన ప్రాంతాలను కమిషనర్‌తో పాటు అధికారులు పర్యవేక్షించారు. వరంగల్ జిల్లాలో వర్షపాతం గీసుగొండ మండలంలోని వర్షపాతం 34.6, దుగ్గొండి 34.6, నల్లబెల్లి 70.2, నర్సంపేట 33.2, ఖానాపూర్ 41.2, చెన్నారావుపేట33.4, సంగం16.0, వర్ధన్నపేట 11.8, రాయపర్తి 12.0, పర్వతగిరి13.4, నెక్కొండ 17.2, ఖిలావరంగల్ 22.0, వరంగల్ 20.0, జిల్లాలోని సగటు వర్షపాతం 27.7, మొత్తం వర్షపాతం 359.6 నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక యుఎస్‌పీసీ నాయకులు కోరారు. యూఎస్పీసీ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి హక్కుల సాధన కోసం ఉపాధ్యాయులను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక స్టీరింగ్ కమిటి నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానం పై ప్రభుత్వం నిర్ణయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఆర్‌సి కమిటీ ని నియామకం చేసి ఐఆర్ ప్రకటించాలని ,ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్‌పై చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట (యుఎస్‌పిసి) స్టీరింగ్ కమిటీ నాయకులు చంద్రశేఖర్ రావు, ఆకుల శ్రీనివాస రావు, లక్ష్మయ్య నాగుల రాజు, యాదయ్య, సత్తయ్య, శాడ రవిలతో పాటు మండల నాయకులు బాబయ్య , శ్రీనివాస్, బలరాం, కృష్ణ, కనకయ్య , తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల 14వ రోజు రౌండ్ టేబుల్ సమావేశం









నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మహదేవపూర్ మండలంలో 14వ రోజు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బాన్సోడా రాణిభాయ్‌రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్, వార్డ్ మెంబర్ ఉస్మాన్ ఖాన్, పలువురు పార్టీ నాయకులు రావడం జరిగింది. ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఏండ్ల తరబడి గ్రామపంచాయతీ కార్మికులుగా పని చేస్తూ చాలీచాలని జీతాలతో, జీవితాలను నెట్టుకొస్తున్నామని ప్రాణాన్ని పనంగా పెట్టి మా ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు నిత్యం నీటిని సరఫరా చేస్తూ సేవలు అందించడం జరుగుతుందని, గ్రామంలో మురికిని చెడు, చెత్తాచెదారం వ్యర్థాలు ఇలా అనేకం తీస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో మా కష్టం ఎంతో ఉందని ఇలా ఏండ్ల తరబడి చేస్తున్నామని, తెలంగాణ వచ్చిన తరువాత మా బతుకులు మారుతాయని ఎంతగానో ఎదురు చూశాం కానీ తెలంగాణ ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని పెట్టి కార్మికులను ఇబ్బంది పెడుతుందని తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల బాధలను పట్టించుకోకుండా ఉందని వాపోయారు. గ్రామపంచాయతీ సిబ్బంది అంటే ప్రతి వారికి చులకనగానే ఉందని ఎలాంటి భద్రత లేదని ఇలా తమ సమస్యలను తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని తమ డిమాండ్లయిన గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పిఆర్సి లో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూపాయలు 19,000 కనీస వేతనం చెల్లించాలని, జీవో నెంబర్ 60 లో పేర్కొన్న విధంగా వేతనాలు కేటగిర్ల వారీగా పారిశుద్ధ కార్మికులకి రూపాయల 15,600, కారోబార్ బిల్ కలెక్టర్ స్కిల్ సిబ్బందికి రూ.19,500 చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవ్వాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరిలన్నిటిని. యధావిధిగా కొనసాగించాలని విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూపాయలు రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.ఐదు లక్షలకు పెంచాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రావిటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని. వారాంతపు సెలవులు పండుగ సెలవులు జాతీయ అర్జిత సెలవు దినాలు అమలు చేయాలని, ఇలా తమ డిమాండ్లను వారికి తెలియజేశారు .ఈ యొక్క సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ మాట్లాడుతూ ఎంపీపీ రాణి బాయి వారి యొక్క లెటర్ ప్యాడ్‌పై మంత్రి, ముఖ్యమంత్రిలకు వినతిపత్రం ఇస్తానని తెలియజేయడం జరిగింది .అలాగే జడ్పిటిసి గుడాల అరుణ మీ యొక్క న్యాయమైన డిమాండ్స్‌ను కలెక్టర్ తో మాట్లాడతానని తెలిపారు.ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మండల ఠాకూర్ కేసర్ సింగ్, జెఎసి కన్వీనర్ రవీందర్ రెడ్డి రాజబాబు, ఐదు మండల ఇన్‌ఛార్జ్‌లు రాజబాబు, సంఘ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

పంచాయితీ సిబ్బందిని ఆగం చేయొద్దు: సర్పంచ్

మహాముత్తారంలో: పంచాయితీ సిబ్బందిని ఆగం చేయొద్దని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షులు దూలం మల్లయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి మండల రాజిరెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలో గ్రామ కార్మికుల 14వ రోజు సమ్మెలో భాగంగా గ్రామ పంచాయితీ కార్మికుల కి సంఘీభావం తెలియజేయడానికి సమ్మె శిబిరానికి వచ్చి గ్రామ పంచాయితీ సిబ్బందికి సంఘీభావం తెలియ జేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ సిబ్బంది యొక్క సేవల గూర్చి చెప్తూ వారి న్యాయమైన చిన్న డిమాండ్స్ ని గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ద్వారా ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విదంగా చూస్తామని. తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికుల మండల అధ్యక్షులు ఎండీ.ఫషి, ఉపాధ్యక్షులు కాంతలా శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు మండల రాజు, రతన్ సింగ్,"ఎవ నాయక్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన

గణపురంలో: గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రం అందించారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ ఉద్యోగులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రెండు రోజులుగా గొడుగులు పట్టుకొని నిరసన తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం కావడం వల్ల సిబ్బంది మొత్తం తహసిల్దార్ సతీష్ కుమార్‌కు, ఈవోపీఆర్‌డీ, హరిశ్చంద్రారెడ్డి. జెడ్పిటిసి గండ్ర పద్మసత్యనారాయణరావు. ఎంపీపీ రజిత. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా, పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఒంటికాలుపై నిలబడి జీపీ కార్మికుల నిరసన

చిట్యాలలో: వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు రాష్ట్ర జిపి కార్మికుల సంఘం జేఏసీ పిలుపుమేరకు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరుకుంది ఈసందర్భంగా జిపి కార్మికులు వినూత్నంగా ఒంటి కాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తాము గత 14 రోజుల నుండి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేక విధాలుగా వినతి పత్రాలు అందజేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దే కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి జిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈకార్యక్రమంలో జిపి కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు మేదరి రాజేందర్, జిల్లేల కుమార్, వివిధ గ్రామపంచాయతీలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో నష్టం జరగకుండా అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క



నవతెలంగాణ-ములుగు

భారీ వర్షాలతో ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలోని ముంపు దామలపైన అప్రమత్తం చేసి వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాలలోని ప్రజాప్రతినిధులు సమన్వయంతో చెరువులు, వాగుల, ప్రాజెక్టుల నీటి నిలువల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలందరూ అధిక వర్షాల మూలాన అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవ్వరూ బయటకు రావద్దని, సహాయక చర్యల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. నియోజక వర్గంలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని, భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఉన్న వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలన్ని ఉధతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ ఎటువంటి ఆటంకాలు కలుగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని, రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుల సెలవులను ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

నవతెలంగాణ-ములుగు

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని ఉపాధ్యాయుల జనవరి 2023 నుండి జూన్ నెలాఖరు వరకు తీసుకున్న సెలవుల వివరాలు సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐఎస్ఎంఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా ఏ ఉపాధ్యాయుడు కూడా సెలవులను వినియోగించుకోకూడదని, అనుమతి లేకుండా విధులకు హాజరు కానటువంటి ఉపాధ్యాయులపై ఉన్నతాధికారుల ఆదేశానుసారం శాఖ పరమైన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. అదేవిధంగా ఇప్పటినుండి ఉపాధ్యాయుల సెలవుల వివరాలు ప్రతినెల 5వ తేదీలోగా ఐఎస్ఎంఎస్ పోర్టల్ లో నమోదు చేయాల్సి ఉంటుందని వారు తెలిపారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 29 స్కూల్ కాంప్లెక్స్ ల ప్రధాన ఉపాధ్యాయులు విధిగా వారి పరిధిలో ఉన్నటువంటి 353 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి 1093 ఉపాధ్యాయుల వివరాలు ఐఎస్ఎంఎస్ పోర్టల్ లో నమోదు చేస్తూ నివేదిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. సెలవులు వాడుకున్నటువంటి ఉపాధ్యాయుల సర్వీస్ పుస్తకంలో వాటి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా ఇంటర్ విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ములుగు

ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశం ప్రకారం ములుగు జిల్లాలోని కళాశాలలో అతిథి అధ్యాపకులుగా 2023-24 విద్యా సంవత్సరంలో పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50 శాతం మార్కులు సంబంధిత సబ్జెక్టులలో పొంది ఉండవలెననీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారముగా ఎంపిక చేయబడుతుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి రెన్యువల్ కు గానీ రెగ్యులరైజేషన్ కు గానీ అర్హత ఉండదనీ,అన్ని కళాశాలలోని ఖాళీల వివరాలను ఆయన వివరించారు.

అర్హులైన వారందరూ ఈనెల 24 లోపు జిల్లా ఇంటర్ విద్య కార్యాలయం ములుగులో తగిన సర్టిఫికెట్స్ జతచేసి దరఖాస్తు చేసుకోవాలని వెంకటేశ్వర్లు తెలిపారు.

సంఘర్షణ సైకిల్ యాత్ర జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

సంఘర్షణ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..... విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర ఈనెల 21 నుండి 26 వరకు నిర్వహిస్తున్నామన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై నెల 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇంటర్ కళాశాలల విద్యార్థులకు ఇప్పటి వరకు పుస్తకాలు పూర్తి స్థాయిలో రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచకుండా 33 రూపాయిల తో మూడు పూటల భోజనం పెట్టాలంటే సాధ్యం కాదన్నారు. ఫిబ్రవరి నెల నుండి ఇప్పటి వరకు మెస్ బిల్లులు విడుదల చేయకుండా ఇప్పటి వరకు వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎట్లా అందుతుందని ప్రశ్నించారు. విద్యార్థులకు నోట్స్ యూనిఫామ్‌లు ఇప్పటి వరకు పంపిణీ చేయలేదని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న డిఇఒ, ఎంఈఓ, టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మోజులో ఉందని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజుకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు రాజు, జిల్లా కమిటీ సభ్యులు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో...

జాతీయ నులిపురుగుల కార్యక్రమం అమలు

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లాలో నేడు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము చేపట్టడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య బుధవారం తెలిపారు. జిల్లాలో ములుగు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల బండారుపల్లి లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జాతీయ నులిపురుగుల కార్యక్రమం మొట్టమొదటగా 2016 సంవత్సరంలో చేపట్టడం జరిగిందని, ఇది సంవత్సరంలో రెండు దఫాలుగా ఈ కార్యక్రమాన్ని ఒకటి నుండి 19 సంవత్సరం వయస్సు లోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు ట్యాబ్లెట్ లేదా రెండు వందల మిల్లీగ్రాములు, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసులో గల పిల్లలకి 400 మిల్లీగ్రాములు లేదా పూర్తి టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈఆల్బెండజోల్ మాత్ర పిల్లలకు మింగించడం ద్వారా పిల్లలలో ఎనిమియా వ్యాధి రక్తహీనత రాకుండా నిర్మూలించబడుతుందని, పోషకాహార లోపం కలగకుండా తోడ్పడుతుందని, పిల్లల్లో మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మొత్తము పిల్లలు 73, 244 మందికి ఈఆల్బెండజోల్ మాత్రలు గురువారం వేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా తప్పిపోయిన పిల్లలకి ఈనెల 27 న మాప్ అప్ రౌండ్ ద్వారా ఈ కార్యక్రమము అందజేయబడుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అంగన్వాడి సెంటర్లకు పాఠశాలలకు, కాలేజీలకు ఈజాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధించి ఐఈసి మెటీరియల్, ఆల్బెండజోల్ మాత్రలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని అంగన్వాడీ సెంటర్లలోని సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఉన్నటువంటి అధ్యాపక సిబ్బంది అందరూ కూడా సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ప్రజలందరూ అర్హత గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించి ఈకార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైలెవల్ వంతెన నిర్మించాలని వర్షంలో సీపీఐ ఆందోళన

నవతెలంగాణ-గార్ల

పాలకులు ఇచ్చిన హామీ ప్రకారం పాకాల ఏటిపై హై లెవల్ వంతెన నిర్మించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెక్‌డ్యాంపై హై లెవల్ వంతెన నిర్మించాలని సిపిఐ అధ్వర్యంలో చెక్ డ్యాంపై వర్షంలో బుధవారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సిపిఐ పార్టీ అధ్వర్యంలో పాకాల యేటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని అనేక పోరాటాలు చేసినప్పటికీ ప్రజాప్రతినిధులు పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీలు బ్రిడ్జి నిర్మాణానికి హామీలు ఇచ్చారు కాని హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. వర్షాకాలంలో నాలుగు నెలల పాటు రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తూ రవాణా సౌకర్యం లేకుండా పోతుందని ప్రజలు హాస్పిటల్‌కి వెళ్లాలన్న, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా, వ్యాపారస్తులు రైతులు, పనుల నిమిత్తం మండలానికి రావాలన్న చుట్టూ 40 కిలోమీటర్లు దూరం నుండి అధిక చార్జీలు ఖర్చు పెట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. తక్షణమే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, డి.జనార్ధన్, లోకేష్, శ్రీనివాస్, సాయి, అరవిందు, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ బాలికల పాఠశాలకు బ్లూటూత్ స్పీకర్ అందజేత

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్ కి చెందిన10వ తరగతి పూర్వ విద్యార్థులు కే. మాధవి ఆధ్వర్యంలో బుదవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బ్లూటూత్ స్పీకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాసం సునీత, కీష్టవేణి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బిఆర్ఎస్

నవతెలంగాణ-గార్ల

రైతులకు 24 గంటల పాటు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తూ రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో రైతులకు 3 గంటల కరెంట్ చాలు- 24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదు అన్న రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలకు వ్యతిరేకంగా రైతు వేదికల దగ్గర బుధవారం రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 3 గంటల విద్యుత్ సరిపోతుందని తప్పుడు ప్రకటనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రైతుల చేతిలో పతనం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ వట్టం జానకీ రాణి,బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్,సర్పంచ్ సక్రు,బిఆర్ ఎస్ మండల నాయకులు పానుగంటి రాధాకష్ణ,మీగడ శ్రీనివాస్, బి.మురళి, సురేష్, వి.వెంకటేశ్వర్లు, జి. గణేష్ తదితరులు ఉన్నారు.

రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ : ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-గార్ల

రైతులకు 24 గంటల పాటు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తూ రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ కృషి చేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో బిఆర్ఎస్ అధ్వర్యంలో రైతులకు 3 గంటల కరెంట్ చాలు-24 గంటల ఉచిత కరెంట్ అవసరం లేదు అన్న రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రైతు వేదికల దగ్గర బుధవారం రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 3 గంటల విద్యుత్ సరిపోతుందని తప్పుడు ప్రకటనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రైతుల చేతిలో పతనం తప్పదని హెచ్చరించారు. నిరంతరం విద్యుత్ సరఫరాతో పంటలు పచ్చగా మారుతున్నాయన్నారు. అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు రైతులకు అందిస్తున్న ఘనత సియం కెసిఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ వట్టం జానకీ రాణి,బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఖదీర్,సర్పంచ్ సక్రు,బిఆర్ ఎస్ మండల నాయకులు పానుగంటి రాధాకష్ణ,మీగడ శ్రీనివాస్,బి.మురళి, సురేష్,వి.వెంకటేశ్వర్లు,జి. గణేష్ తదితరులు ఉన్నారు.

అతిథి అధ్యాపకులకు ధరఖాస్తుల స్వీకరణ : డిఐఇఓ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలో 7 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకుల భర్తీ కొరకు ఈ నెల 20 నుండి 24 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి.మంజుల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జనగామలో ఇంగ్లీష్, హిందీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జూవాలజీ, జిఎఫ్‌సి ఒకేషనల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామలో తెలుగు, ఫిజిక్స్, జూవాలజీ, కామర్స్, స్టేషన్‌ఘనపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు, హిందీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, నర్మెట జూనియర్ కళాశాలలో తెలుగు, ఫిజిక్స్, ఎకనామిక్స్, కామర్స్, దేవరుప్పుల కళాశాలలో తెలుగు, కెమిస్ట్రీ, జువాలజీ, ఎంఎల్‌టి, ఎంపిహెచ్‌డబ్ల్యు ఒకేషనల్, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, కామర్స్, జాఫర్‌ఘడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథమెటిక్స్, బాటనీ ఖాళీలున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో కలెక్టరేట్‌లోని 2వ అంతస్తులో రూం.20లో ధరఖాస్తులను అందజేయాలని డిఐఇఒ సూచించారు. వివరాలకు 9490362648 నంబరులో సంప్రదించాలని కోరారు.

పంటలను కాపాడుకోవడంలో...

రైతులు మెలకువలు పాటించాలి

మండల వ్యవసాయ శాఖ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి, వరి, మొక్కజొన్న పంటలను కాపాడుకోవడంలో రైతులు మెలకువలను పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ పంటలకు హానీ తలపెట్టేందుకు కాండం తొలుచు పురుగులు, రసం పీల్చు పురుగులు ఉంటాయని, వాటిని నివారించేందుకు రైతులు ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పత్తి పంటలో కలుపు తీసిన తర్వాత 20, 40, 60, 80 రోజుల వ్యవధిలో కాంప్లెక్స్ ఎరువులు 20, 20,0, 13తో పాటు డిఏపిలో 20 కిలోల నుండి 40 కిలోల వరకు యూరియా కలిపి వేసుకోవాలని సూచించారు. 30 రోజులలో పత్తి వంట పై రసం పీల్చే పురుగు ఆశిస్తుందని, రసం పీల్చే పురుగు నివారణకు రైతులు ఎకరాకు ఒక లీటర్ చొప్పున వేప నూనెను పిచికారి చేయాలని సూచించారు. వరి పంట సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నారు నాటే వారం రోజుల ముందు నారుమడిలో కాండం తొలిచే పురుగుల నివారణకు కార్బో ఫ్యూరన్ గుళికలు వేయాలని సూచించారు. నాటు వేసిన మూడు నుండి ఐదు రోజుల వ్యవధిలో కలుపు నివారణ మందు వివయా ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలని సూచించారు. 20 నుండి 25 రోజుల వ్యవధిలో కలుపు తీసి వేర్లు బలంగా ఉండే విధంగా ఎకరాకు ఒక బస్తా యూరియా వేసుకోవాలని. పిలకల శాతం పెరగడానికి కాండం తలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలను ఎకరాకు 8 కిలోల చొప్పున వేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు గుళికలు ఎంతగానో దోహదపడతాయని సూచించారు. మొక్కజొన్న పంటను సాగు చేసుకున్న రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో కార్బో ఫ్యూరన్ గుళికలు ఎకరాకు కిలోన్నర వేసుకోవాలని సూచించారు. 31 రోజుల అనంతరం కలుపు తీసిన తర్వాత ఎకరాకు 30 కిలోల యూరియాను వేయాలన్నారు. పంటలను కాపాడుకోవడంతోపాటు అధిక దిగుబడుల కోసం రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బుధవారం సూచించారు. వర్షాలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ఉండేందుకు ఇప్పటికే క్షేత్ర స్థాయిలో సంబంధిత సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని, ఎలాంటి సహాయం కోసమైనా ప్రజలు ఈ కంట్రోల్ రూం (6303928718)లో సంప్రదించాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్డీఓ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల బదిలీపై వచ్చిన జనగామ ఆర్డీఒగా బుధవారం బాధ్యతలు చేపట్టిన మురళీకృష్ణ అనంతరం కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను మర్యాదపూర్వకంగా కలిసారు. పదోన్నతిపై వచ్చిన మురళీకృష్ణ జనగామ ఆర్డీఒగా విధుల్లో చేరారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌లను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మురళీ కృష్ణ సంగారెడ్డి జిల్లా కర్తల తహసీల్దార్‌గా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడు వచ్చారు.


కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాజమౌళి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జనగామ పట్టణానికి చెందిన సీనియర్ వైద్యుల్ డాక్టర్ రాజమౌళిని నియమిస్తూ అధ్యక్షులు డాక్టర్ గొట్టిముక్కల విశ్వతేజేశ్వర్ రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు అవకాశం కల్పించిన ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గెకు, అధినేత రాహుల్ గాంధీకి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గోదావరి ముంపు ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్

గుమ్మడి సోమయ్య



నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గోదావరి ముంపు ప్రాంతమైన పొద్మూరు, ముస్లీం వాడ, సినిమాహాల్, వడ్డెర కాలనీల ప్రజలను 8 సంవత్సరాలుగా మభ్యపెడుతూ మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య పిలుపునిచ్చారు. బుదవారం గోదావరి వరద ఉద్రుతిని పరిశీలించి ముంపు ప్రాంత ప్రజలతో మాట్లాడారు. టీఆర్ఎస్ పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని గోదావరి ముంపు ప్రజలను మభ్యపెడుతూ మోసం చేసిందన్నారు. ప్రతి ఏటా వరదల సమయంలో వారి వద్దకు పరామర్శలకు వచ్చే బీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు గోదావరి కోతను నివారించేందుకు కరకట్ట కడతామంటూ మాయమాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని ఆరోపించారు. వరదలకు రైతులకు చెందిన విలువైన మెట్ట భూములతో పాటు పొద్మూరు ప్రాంత ప్రజలు నిరాశ్రయులయ్యే అవకాశాలున్నాయని వారిని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని గుమ్మడి సోమయ్య భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా కిషోర్, నాయకులు చాద మల్లయ్య, టీవీ.హిదాయతుల్లా, మహిబూబ్ ఖాన్, పొదెం నగేష్,గుగ్గిళ్ల సురేష్, బేత నర్సింహారావు, సాయని కిరణ్, గుండేటి లక్ష్మి, గుగ్గిళ్ల సమ్మక్క, శ్రీదేవి, తోకల వెంకటమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోదావరి వరదను పరిశీలిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు


నవతెలంగాణ-మంగపేట

గోదావరి వరద ఉద్రుతిని మండల అధికారులు పరిశీలించి అప్రమత్తమయ్యారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై తాహెర్ బాబా, ఇంచార్జ్ ఎంపీడీఓ పి.శ్రీనివాసులు, ఆర్ఐ కుమారస్వామిలు గోదావరి రేవు ప్రాంతానికి చేరుకుని వరద ఉద్రుతిని పరిశీలించారు. వరద పెరుగుదలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు సమాచారం ఇస్తూనే మండలంలోని లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి ఉద్రుతిని చూసేందుకు ప్రజలు వెళ్లి ప్రమాదానికి గురికాకుండా ఉన్నతాధికారుల సూచనల మేరకు రోడ్డుపై భారీకేడ్లు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తాహెర్ బాబా తెలిపారు. ప్రజలు సైతం ప్రమాదకరంగా ప్రవహిస్తున్న గోదావరి ప్రాంతానికి వెల్లవద్దని ఒడ్డుకోతకు గుర్లై ప్రమాదకరంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మండలంలోని కమలాపురం, మండల కేంద్రంలోని పొద్మూరు. వడ్డెర, సీనిమాహాల్ కాలనీ, చుంచుపల్లి, వాడగూడెం, రాజుపేట, కత్తిగూడెం, అకినేపల్లి మల్లారంలలోని లోతట్టు ప్రాంతాలు సందర్శించి స్థానిక రెవిన్యూ, గ్రామ పంచాయతీ అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

గోదావరి నీటిమట్టం పెరుగుతోంది...

మంగళవారం వరకు 13 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం బుధవారం ఉదయానికి 16 అడుగుల వద్దకు చేరి ఉద్రుతంగా ప్రవహిస్తోంది. గోదావరి ఎగువన ఉన్న మహారాష్ట్ర, కాళేశ్వరం, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాలోని పలు గోదావరి తీర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గోదావరిలో ఇప్పటికే 9వేల క్యూసెక్కుల వరద దిగువనున్న గోదావరి నదిలోకి కలిసి ప్రవహిస్తుండడంతో గోదావరి వద్ద నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. వరద పరిస్థితి కొనసాగితే గోదావరి నీటిమట్టం మరో పది అడుగుల వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మండల వ్యాప్తంగా 60.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

తొర్రూరు ఎస్ఐగా జగదీష్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఎస్ఐగా జగదీష్ బదిలీపై వచ్చారు. దంతాలపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా బాధ్యతలు చేపడుతున్న జగదీష్, తొర్రూరుకు బదిలీ కాగా తొరూరు ఎస్సైగా పనిచేస్తున్న సతీష్ నర్సింలపేట ఎస్సైగా బదిలీ అయ్యారు.

జీపీ కార్మిక జేఏసీతో ప్రభుత్వం చర్చలు జరపాలి









నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకురాలు అనంతజు రక్షితలు అన్నారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గం లోపరిష్కరించాలని సమ్మె చేస్తున్న జీపీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సత్యం అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసి నేతలను చర్చలకు పిలవాలని కోరారు. లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండలాధ్యక్షులు కాకర్ల బాబు, కే.రమేష్, పడమటింటి మహేష్, వ్యాకాసా మండల అధ్యక్షులు కాకర్ల బాబు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయితీ కార్మికులు 14రోజులుగా సమ్మె కొనసాగుతుంది. చిల్పూర్ మండలంలో మంగళవారం వర్షానికి కూడా లెక్కచేయకుండా వర్షంలోనే సమ్మె సాగించారు. ఇన్నాళ్లుగా గ్రామాలల్లోని పరిశుభ్రత కోసం చాకిరీ చేస్తే తమను ప్రభుత్వం ఈ విధంగా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు జీడి ఆనందం, ప్రధాన కార్యదర్శి రతన్ సింగ్, వెంకట్రాజం, రాజేష్, మల్లేష్, రఘుపతి, భాగ్య, రేణుక, ఎల్లమ్మ, బాబు, రాజు, కోమల, రజిని పాల్గొన్నారు.

తొర్రూరు : జీపీ కార్మికులు14 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె విరమణకు ప్రభుత్వం వారితో చర్చలు జరపాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ తొర్రూర్ మండల అధ్యక్షుడు చుంచు సంతోష్ అన్నారు. బుధవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మికులు పోరాటాన్ని ఉధృతం చేయాలని అందుకు ప్రతిపక్ష పార్టీల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఐఎఫ్టియు నాయకుడు ఎండి షరీఫ్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని గ్రామాలలో పారిశుద్ధ పనులు నిలిచిపోతే ప్రజలకు అనేక అంటు రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని దానిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం బేశజాలకు పోకుండా జిపి కార్మికుల జేఏసీతో చర్చలు జరపాలన్నారు. ఈ దీక్ష శిబిరంలో పాడియా బీకు, యాకయ్య, శ్రీను, లింగయ్య, సోమనసయ్య, లక్ష్మీ, వెంకటమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ములుగు : జీపీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని జేఏసీ చైర్మన్ రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మె బుధవారం 14వ రోజు జేఏసీ చైర్మన్ రత్నం రాజేందర్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ముంజల బిక్షపతి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవిలు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాము. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చెపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఎంఈఎఫ్ జిల్లా నాయకులు నెమలి నర్సయ్య, విహెచ్పిఎస్ నాయకులు సాంబయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కలువల రవీందర్, ఎంఎస్పి నాయకులు శ్యామ్, మరాఠి రవీందర్,జీపి జేఏసీ జిల్లా కన్వీనర్ ఓరుగంటి రఘు,జిల్లా కార్యదర్శి బూడిమే సదయ్య, నర్సమ్మ,రమేష్, సాంబయ్య, భద్రమ్మ పాల్గొన్నారు.

గార్ల : జీపీ కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనంగా చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డిలు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె బుధవారం 14 రోజుకు చేరుకున్న సందర్భంగా ఎంపిడివో కార్యాలయం ఎదుట భారీ వర్షంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె కారణంగా గ్రామ పంచాయతీలలో చెత్త చేదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి ఉండటంతో వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.దాస్, దస్తాగిరి,నాయకులు, కార్మికులు అశోక్, కుమార్, నరేష్, శ్రీను, రాజు, అరవింద్, భద్రు, జి.కిషన్, దయాకర్ ఉన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా పంచాయితి సిబ్బందికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ జనగామ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్, జిల్లా అధ్యక్షుడు జలంధర్‌లు సంఘీ భావం తెలిపారు. ఇప్పటికైనా కార్మికుల న్యాయ పరమైన డిమాండ్‌లను ప్రభుత్వం స్పందించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షుడు జలంధర్‌లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఒంటికాలు నిరసన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు తమ నిరసన కొనసాగుతుందని పంచాయతీ ఉద్యోగులు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్,బీఎస్పీ మండల నేతలు నాగిళ్ల కిష్టయ్య,కన్వీనర్ టేకులపల్లి రవి,గడిపే ప్రకాష్‌లు సమ్మెకు సంఘీభావం తెలిపారు.జేఏసీ నాయకుడు శ్రీనివాస్, కారో బార్లు ప్రభాకర్, రాజు, నాగయ్య, బాబుగౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్ ,నరసయ్య, లలిత, అంజి, లచ్చమ్మ, అశోక్, దయాకర్, కృష్ణయ్య, దేవయ్య, కర్ణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉచిత కుట్టు శిక్షణ శిబిరం, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఆయన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మతో కలిసి సందర్శించారు. శిక్షణ ఎలా జరుగుతున్నది? ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాపై మహిళలు, యువత స్పందన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సహజంగా మహిళల్లో పొదుపు, మదుపు, నిర్వహణ అద్భుతంగా ఉంటాయని చెప్పారు. పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సంస్థల ద్వారా డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ, వడ్డీలేని, బ్యాంకు లింకేజీ రుణాలు అందచేస్తున్నామన్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత, అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, నాయకులు కనుకుంట్ల వెంకన్న, పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఉప సర్పంచ్ శ్రీరాం రాము, శేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, నిమ్మల శ్రీనివాస్, దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, రాంపాక మనోజ్, ఇమ్మడి వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాగులు దాటే సాహసం చేయొద్దు

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రజలు ఎవరు కూడా ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులను దాటే సాహసం చేయొద్దని తహసిల్దార్ చందా నరేష్, ఎస్ఐ నగేష్‌లు ప్రజలకు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని ముస్మి, మొండ్రయిగూడెం వాగులు ఉధతంగా ప్రవహిస్తుండటంతో వాగుల ఉధతిని పరిశీలించి ఆయా వాగుల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లొద్దని, విద్యుత్తు తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. వారి వెంట ఎంపీడీఓ భారతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు కె.సుధాకరా చారి

నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నికల కోడ్ రాకముందే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఎస్‌టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.సుధాకరా చారి తెలిపారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని హైస్కూల్‌లో ఎస్‌టియు జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకరాచారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వస్తున్నందున దానికంటే ముందుగా పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని తెలియజేశారు. సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు యాకయ్య, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు సిహెచ్ రమేష్, హరికృష్ణ చారి, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, వెంకన్న పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలో పలు మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కేసముద్రం మండలం బిచ్చ నాయక్ తండాలో మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు బాషా మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం, మాజీ వార్డు సభ్యురాలు లలిత తల్లి అందే వెంకటమ్మా మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం, ఉద్యమ కారుడు చిల్పురి కరుణాకర్ ఇంటికి వెళ్లి వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని డబుల్ బెడ్రోమ్ ఇంటిని మంజూరు చెపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సత్యనారాయణ రావు, మండల అధ్యక్ష కార్యదర్శులు నజీర్ అహ్మద్, కమాటం శ్రీనివాస్, వీరు నాయక్, ఆగే వెంకన్న, నరేష్, భద్రు, రవీందర్, రవి, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, తదితరులు, ఉన్నారు.

నల్ల బెల్లం, పట్టిక పట్టివేత - ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-నెల్లికుదురు

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా ఎవరైనా చేసినట్లయితే ఎంతటి వరనైనా సహించేది లేదని నెల్లికుదురు ఎస్సై కడుపుల క్రాంతి కిరణ్ అక్రమణ నిర్వహణ దారులకు హెచ్చరించినట్లు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో తొర్రూర్ నుండి మహబూబాబాద్ వెళ్తున్న టీఎస్ 24 టి 0490 బొలేరో వాహన దారుడు మహబూబాద్ మండలం అమన్ గల్ గ్రామ నివాసి ఆయన ఈల్లబోయిన సందీప్ అక్రమంగా రవాణా చేస్తున్నాడన్నారు. బొలెరో వాహనాన్ని పరిశీలించగా 28 క్వింటాల నల్ల బెల్లం 50 కేజీల పట్టిక అందులో లభ్యమైనదన్నారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నెల్లికుదురు పోలీసులు ఏఎస్ఐ యాకయ్య కానిస్టేబుల్ యాక స్వామి తనిఖీ చేస్తుండగా అట్టి వాహనం దొరికిందని తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టమైన చర్య తీసుకుంటామని ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలని అన్నారు.

ములుగు ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన కే.సత్యపాల్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ఇటీవల బదిలీలలో భాగంగా ములుగు జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి గా నియమించబడిన నూతన ఆర్డీవో కే.సత్యాపాల్ రెడ్డి బుదవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.ఇక్కడ ఇంతకు ముందు పనిచేసిన ఆర్డిఓ కే.రమాదేవి భూపాలపల్లి ఆర్డీవో బదిలీ పై వెళ్లారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ని తరిమి కొట్టండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పే అనుచిత వ్యాఖ్యలు చేసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య మండిపడ్డారు. బుధవారం రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో రైతు వేదికలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని ఆయన వివరించారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. ప్రజలను మోసం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, సిహెచ్ రవీందర్, నియోజవర్గ ఇన్చార్జి వై కుమార్ గౌడ్, జెడిటిసి బొల్లం అజయ్ మణికంఠ, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, అశోక్, సునీత మమత, రమ్య, స్థానిక సర్పంచ్ బోల్లపల్లి మంజుల మధుసూదన, దుబ్బాక హరీష్ గౌడ్, రైతులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో గంధ మల్ల శిరీష (21) చనిపోయిన కుటుంబానికి కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండి వెంకటరెడ్డి గంధమల్ల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, 2500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతు సమన్వయ కోఆర్డినేటర్ బొమ్మెన ఆంజనేయులు,మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజ్ను, ఉప సర్పంచ్ కొండ హరికృష్ణ, కాలనీ వాసులు గంధమల్ల జంపయ్య, గంధమల్ల కిష్టయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెతో చెత్త చేసకరించిన ఉప సర్పంచ్

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పెద్దవంగర గ్రామ ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము బుధవారం గ్రామంలో ట్రాక్టర్ నడుపుతూ చెత్త సేకరించి తరలించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ 14రోజుల నుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది విధులకు రాకుండా సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. దీంతో గ్రామంలో చెత్త పేరుకు పోతోందని గ్రామస్థులు గొడవ చేస్తున్నారని తెలిపారు. చెత్త ట్రాక్టర్ నడప టానికి ఎవ్వరిని అడిగిన వ్యవసాయ పనులల్లో నిమగ్నమై రావడంలేదని, ప్రజల ఇబ్బందిని చూడలేక బుధవారం తానే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఇంటింటికీ చెత్తను సేకరించి, డంపింగ్‌యార్డుకు తరలించానని తెలిపారు.గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి, గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

షట్టర్స్ బుకింగ్ (కిరాయి) కోసం ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

ములుగు పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో బస్టాండ్ ఎదురుగా నాలుగు పెద్ద షట్టర్స్ తో కూడిన నూతన కమర్షియల్ కాంప్లెక్స్ భవనం నిర్మించడం జరుగుతుందనీ, ఆసక్తి గలవారు వాటి బుకింగ్ (కిరాయి) కోసం వెంటనే ములుగు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డిఎస్పి) రవీందర్ ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ గౌడ్ తెలిపారు.షెటర్స్ యొక్క కిరాయి మార్కెట్ రేట్ ఆధారంగా జిల్లా ఉన్నతాధికారులచే నిర్ణయించబడుననీ, ఆసక్తి గల వారు ముందుగా డిఎస్పీ ములుగు ని సంప్రదించాలన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-తాడ్వాయి

ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గొంది వాణిశ్రీ ఆధ్వర్యంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఎంపీపీ గొంది వాణిశ్రీ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికిపాటు పడాలని కోరారు. మండలంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొదట వ్యవసాయ శాఖ అధికారి పోరిక జైసింగ్ మాట్లాడుతూ రైతులు పండించే పంటను, పంట నమోదు చేసుకోవాలని కోరారు. పంటనమోదు చేసుకోవడం వల్ల పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి వీలుంటుంది అన్నారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్పీడీసీఎల్ఈ వేణు కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ కాబట్టి రైతులు జాగ్రత్తగా ఉండాలని కరెంటు స్తంభాలు గాని, ట్రాన్స్ఫార్మర్లు గాని, తీగలను గాని, కరెంటు పనిముట్లు ముట్టుకోరాదని తెలిపారు. ఎస్సీ,ఎస్టి వారు కుల ధ్రువీకరణ పత్రం అందించి ప్రభుత్వం ద్వారా పొందే ఉచిత విద్యుత్తును పొందాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్ కాబట్టి చాంబర్ వద్ద, ఓహెచ్ఎస్ఆర్ (ట్యాంక్) చుట్టూ ఎలాంటి నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు. రెండుసార్లు బ్లీచింగ్ పౌడర్ వేసి ట్యాంక్ ను శుభ్రపరచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడ్వాయి వైద్యాధికారి రాణదీర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. నేడు జరుగు నులిపురుగుల దినోత్సవాన్ని సద్వినియోగం చేయాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన విద్యను అందించి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ మండలంలో తొమ్మిది అంగన్వాడీ టీచర్లు, 12 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, భర్తీ చేయడానికి జిల్లా కార్యాలయానికి నివేదిక పంపించినట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి సర్పంచ్లు రాకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపిటిసిలు ఇర్సవడ్ల భవాని నారాయణ, వైసిపి పాక కాంత, నాలి సుమలత, జయమ్మ,అధికారులు పాల్గొన్నారు.





ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న హాస్టల్ క్యాటరింగ్ కాంట్రాక్టర్లు : డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు

హాస్టల్ క్యాటరింగ్ కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ములుగు మండల ముఖ్య నాయకుల సమావేశం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్ అధ్యక్షతన స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో బుదవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ నవోదయ గురుకుల పాఠశాలలో అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్లలో కేటరింగ్ కాంట్రాక్టర్లు కనీస నియమాలు పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తే ఆయొ బడ్జెట్ లోనే సకల సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో కాట్రాక్టింగ్ వ్యవస్థకు హాస్టల్ ఫుడ్ సెక్షన్ కాంట్రాక్టింగ్ టెండర్ల ద్వారా ఇవ్వడం జరిగిందని, దాని నిర్వహణలో కాంట్రాక్టర్లు పూర్తిగా విఫలముతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, క్యాటరింగ్ సిబ్బందిని నియమించకుండానే పిల్లలతోనే భోజన వసతులు చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా వంట నిర్వహణకు గ్యాసు వినియోగించకుండా కట్టెలతో వంట చేస్తున్నారు దీని వల్ల పొగ రావడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రభుత్వం సిబ్బంది నియామకానికి గ్యాస్ నిర్వహణకు బడ్జెట్ కేటాయించినప్పటికీ కాంట్రాక్టర్లు కకతి పడి సిబ్బందిని నియమించుకోవడంలో గ్యాస్ నిర్వహణ అందించడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై పాఠశాల హాస్టల్ యజమాన్యం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల దష్టికి తీసుకుపోయినప్పటికీ వాళ్ళు కూడా చూసి చూడనట్టుగా కాంట్రాక్టర్కు వత్తాసు పలుకుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే ఆయా కాంట్రాక్టు పై చర్యలు తీసుకొని హాస్టల్లో క్యాటరింగ్ సెక్షన్ కు సరిపడా సిబ్బంది నియమించి గ్యాస్ పైన వంట నిర్వహించి పిల్లలకు వడ్డించాలని పిల్లలచేత పనులు చేయించకూడదని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరిగిందనీ, మరల ఇవే కార్యక్రమాలు పున్నారావతమైతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సునీల్ శ్రావణ్, రవీందర్, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు చుక్కారామయ్య ఫౌండేషన్ విరాళం

నవతెలంగాణ-పాలకుర్తి

నేరాల నివారణతో పాటు ప్రమాదాలను నివారించేందుకు డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ మండలంలోని గూడూరులో సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళాలను అందజేసింది. ఫౌండేషన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య సిసి కెమెరాల ఏర్పాటుకు ఆ గ్రామ సర్పంచ్ మండరయ్యకు లక్ష యాభై వేలు విరాళాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎత్తకుండా ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని లక్ష్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు.గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళాలను అందజేసిన ఫౌండేషన్ బాధ్యులకు సర్పంచు మంద కొమరయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిక్కుడు రాములు, గందె సోమయ్య, లింగంపల్లి రామస్వామి, అనుముల మహేందర్, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, బెల్లి సంపత్, కొండపర్తి విష్ణు, పులి కొమురెల్లి, పంచాయతీ కార్యదర్శి లింగయ్య, వార్డ్ మెంబర్ మాచర్ల రాధిక అనిల్ కుమార్, జంగా రాములు, సోమనాధంలు పాల్గొన్నారు. ఫోటో భవిత మెయిల్ నుండి పంపిస్తున్న

దశ దిన కర్మకు హాజరై నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బచ్చన్నపేట

జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుని తల్లి మరణించగా నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బుధవారం మండల కేంద్రంలో వారి దశ దినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు.వారితో మండల రైసాస అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్ర రెడ్డి, నాయకులు పంజాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కోడవటూర్ గ్రామానికి చెందిన బందారపు పరశురాములు మంగళవారం రాత్రి 12 గంటలకు చనిపోవడంతో వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి పరామర్శించి కుటుంబానికి 10000/-పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య కరికె కరుణాకరు నీల శ్రీనివాసు మల్లం రాజమల్లయ్య కందారం కనక చారి చెట్టే రాములు పుర్మ సుధాకర్ వైలి సుమన్ పాకాల రమేష్ బందరపు కష్ణ టేకులపల్లి బాబు బండ సిద్ధులుపప్పాల గణేష్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటీసి రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గార్ల

ఇటివల ప్రమాదవశాత్తు గాయపడి కాలు విరిగి ఇంటి వద్ద చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న గార్ల ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ ను బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాల మేరకు చికిత్స పొందుతూ పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.త్వరగా కోలుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాలని ఆకాంక్షించారు. ఎంపిటీసి ని పరామర్శించిన వారిలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కొ ఆప్షన్ సభ్యులు ఖదీర్, నాయకులు మీగడ శ్రీనివాస్, లింగయ్య, మురళి తదితరులు ఉన్నారు.